


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

గురువారం, ఆగస్టు 22, 2024

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-



పావుశాతం మాఫీతో

## వంద శాతం మోసం: కేటీఆర్

హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ పేరిట రైతులను పచ్చి దగా చేస్తోందని, రైతులందరికీ రుణమాఫీ జరిగేంత వరకు ప్రభుత్వాన్ని వెంటాడుతామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు స్పష్టం చేశారు. కేవలం పావు శాతం రుణమాఫీతో వంద శాతం రైతులను మోసం చేశారని.. ఈ అంశంపై సీఎం, మంత్రులు తలోమాట మాట్లాడుతున్నారని మండిపడ్డారు. రుణమాఫీ కోరుతున్న రైతులపై నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేయడం ఏమిటని నిలదీశారు. ప్రజల దృష్టిని మళ్లించేందుకే సీఎం రేవంత్‌రెడ్డి బజారు భాష మాట్లాడుతున్నారని, ఆయన పన్నిన వలలో తాము చిక్కుకునే ప్రసక్తే లేదని పేర్కొన్నారు. రైతులందరికీ రుణమాఫీ వర్తింపజేసేలా ప్రభుత్వం మెడలు వంచేందుకు గురువారం రాష్ట్రవ్యాప్తంగా

(మిగతా 2వ పేజీలో)

# వేగంగా భూసేకరణ

## ట్రిపుల్ ఆర్ పనులపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష

దక్షిణ భాగం భూసేకరణ ప్రక్రియను వెంటనే ప్రారంభించాలి

ఉత్తర భాగం ఇప్పటికే చాలావరకు పూర్తయ్యింది

రోజువారీ పురోగతి నాకు తెలియజేయాలి

ఉన్నతాధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం




**సంగారెడ్డి-ఆమన్‌గల్-షాద్‌నగర్-చౌటుప్పల్ (189.20 కి.మీ.) మీదుగా నిర్మించే రీజనల్ రింగు రోడ్డు దక్షిణ భాగానికి సంబంధించి భూ సేకరణ ప్రక్రియ ప్రారంభించాలి. ఉత్తర భాగంలో ఇప్పటికే భూ సేకరణ చాలావరకు పూర్తయినందున, దక్షిణ భాగం కోసం కూడా ప్రారంభించాలి. భూ సేకరణలో పారదర్శకంగా వ్యవహరించాలి. ఈ రోడ్డు విషయంలో ఏవైనా సాంకేతిక, ఇతర సమస్యలుంటే కేంద్ర ప్రభుత్వంతో చర్చించాలి. పనుల్లో మాత్రం జాప్యం లేకుండా చూడాలి..**

హైదరాబాద్: అని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. బుధవారం సచివాలయంలో ట్రిపుల్ ఆర్ పురోగతిపై సంబంధిత విభాగాల ఉన్నతాధికారులతో ఆయన సమీక్షించారు. 'భవిష్యత్ అవసరాలే ప్రాతిపదికగా దక్షిణ భాగం అలైన్‌మెంట్ ఉండాలి. ఈ విషయంలో పారదర్శకంగా వ్యవహరించాలి. (రోడ్డు అలైన్‌మెంటు మ్యాప్‌ను గూగుల్ మ్యాప్‌తో బేరీజు వేసుకుంటూ ముఖ్యమంత్రి పరిశీలించారు. దక్షిణ భాగం ప్రతిపాదిత అలైన్‌మెంట్‌లో కొన్ని మార్పులను సూచించారు). నేను సూచించిన మార్పులపై క్షేత్ర స్థాయిలో పర్యటించి సమగ్ర నివేదికను త్వరగా అందజేయాలి..' అని ముఖ్యమంత్రి ఆదేశించారు.

### రోజువారీ సమీక్షలు నిర్వహించాలి

'ఆర్ఆర్ఆర్ పురోగతిపై రోజువారీ సమీక్షలు నిర్వహించాలి. భూ సేకరణ సహా ఇతర అన్ని అంశాలకు సంబంధించిన తాజా సమాచారాన్ని నాకు అందజేయాలి. ఉత్తర భాగం విషయంలో రోజువారీ పురోగతి, దక్షిణ భాగానికి భూసేకరణ ప్రక్రియ ప్రారంభానికి ఏర్పాట్లు, ఇతర అంశాల వివరాలను ఆయా జిల్లాల కలెక్టర్లు ప్రతిరోజు సాయంత్రానికి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి తెలపాలి. సీఎస్‌తో పాటు మౌలిక వసతులు, ప్రాజెక్టుల సలహాదారు శ్రీనివాసరాజు, ముఖ్యమంత్రి ఓఎస్డీ షానవాజ్ ఖాసీం, ఆయా జిల్లాల కలెక్టర్లు, ఎన్‌హెచ్ఏఐ ఉన్నతాధికారులతో వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు పనుల పురోగతిని అందులో అప్‌డేట్ చేయాలి. ఒక సమీక్ష సమావేశానికి, మరో సమీక్ష సమావేశానికి మధ్య కాలంలో పురోగతి తప్పనిసరిగా ఉండాలి..' అని రేవంత్ స్పష్టం చేశారు. ఫ్యూచర్ సిటీకి సంబంధించి రేడియల్ రోడ్ల నిర్మాణంపైనా ముఖ్యమంత్రి

(మిగతా 2వ పేజీలో)



2లో

## మహారాష్ట్ర,హర్యానా ఎన్నికల వసూళ్లకే 'హైడ్రా'మా బండి సంజయ్



2లో

## 'కాళేశ్వరం' నిర్ణయాలు ఎవరివి?

రిటైర్డ్ ఈఎన్‌సీ మురళీధర్‌పై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ప్రశ్నల వర్షం



2లో

మహిళల భద్రతకు

## ప్రత్యేక నిధి!

మంత్రులు, ఉన్నతాధికారులతో కోర్‌కమిటీ ఏర్పాటు

::: మంత్రి సీతక్క

## తెలంగాణలో 5 రోజులు వర్షాలు: వాతావరణ శాఖ



హైదరాబాద్: జారండ్ పరిసర ప్రాంతాల్లో ఆవర్తనం కొనసాగుతోంది. ఆవర్తనం కారణంగా తెలంగాణలో వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ తెలిపింది. రాబోయే ఐదు రోజులపాటు తెలంగాణలో తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలకు అవకాశం ఉందని వెల్లడించింది. కొమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాల్లో వర్షం కురిసే అవకాశం ఉంది.



2లో

## జన్వాడ ఫామ్‌హౌజ్ కేసు.. 'హైడ్రా'కు హైకోర్టు కీలక ఆదేశాలు

# పెను విషాదం

ఫార్మా కంపెనీలో భారీ పేలుడు.. 18 మంది దుర్మరణం.. 20 మందికి పైగా తీవ్ర గాయాలు

మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం.. ఘోరం జరిగింది! పెను విషాదం చోటు చేసుకుంది.

ప్రాణనష్టం పరంగా 'ఫార్మా' చరిత్రలోనే అతి భారీ ప్రమాదమిది!.. అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం

ఫార్మా సెజ్‌లోని 'ఎసెన్షియా' కర్మాగారంలో జరిగిన పేలుడుతో 18 మంది ప్రాణాలు.. కోల్పోయారు.







2లో



2లో

## శాంతి సందేశంతో యుద్ధభూమికి!

ప్రధాని మోదీ ఉక్రెయిన్ పర్యటనపై ప్రపంచదేశాల చూపు

పుతిన్‌ను కలిసిన నెలన్నరలోపే జెలెన్‌స్కీతో భేటీపై సర్వత్రా ఆసక్తి

## వేగంగా భూసేకరణ

పలు సూచనలు చేశారు. 'రేడియల్ రోడ్లు ప్రధాన రహదారులతో ఏయే ప్రాంతాల్లో అనుసంధానం చేస్తే మెరుగ్గా ఉంటుందో, సిగ్నలింగ్ సహా ఇతర సమస్యలు ఎదురు కాకుండా ఉండాలంటే ఏం చేయాలో ప్లాన్ సిద్ధం చేయాలి. అవి ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్‌ల అనుసంధానానికి అనువుగా ఉండాలి. ఫ్యూచర్ సిటీలో ఏర్పాటు కానున్న వివిధ పరిశ్రమలు, సంస్థలకు ఉపయోగకరంగా ఉండేలా చూడాలి..' అని సీఎం ఆదేశించారు. ఈ సమావేశంలో రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, సీఎస్ శాంతికుమారి, రవాణా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి వి.శేషాద్రి, ముఖ్యమంత్రి ఓఎస్డీ షానవాజ్ ఖాసీం, రోడ్లు భవనాల శాఖ ప్రత్యేక కార్యదర్శి దాసరి హరిచందన తదితరులు పాల్గొన్నారు.

### 15 నాటికి ఉత్తర భాగం భూసేకరణ పూర్తి: మంత్రి కోమటిరెడ్డి

ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగానికి సంబంధించిన మిగతా భూసేకరణ వచ్చేనెల 15 నాటికి పూర్తి చేసి కేంద్రానికి నివేదిస్తామని రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చెప్పారు. ఆ వెంటనే టెండర్ నోటిఫికేషన్ జారీ అవుతుందని అన్నారు. ట్రిపుల్ ఆర్ పై సీఎం సమీక్ష అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. హైదరాబాద్–విజయవాడ (ఎన్.హెచ్%–%65) రోడ్డు పనులకు స్టాండింగ్ ఫైనాన్స్ కమిటీ ఆమోదం తెలిపిందని, రెండు నెలల్లో టెండర్లు పిలిచి నవంబర్ నాటికి పనులు ప్రారంభిస్తామని తెలిపారు. ఇప్పటికే మన్నెగూడ ఎక్స్‌ప్రెస్‌వే పనులు ప్రారంభించామని, ఉప్పల్ ఎలివేటెడ్ కారిడర్ పనులు త్వరలో పూర్తి చేసేలా ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. రెండేళ్లలో రాష్ట్రంలోని జాతీయ, రాష్ట్ర రహదారులను గొప్పగా రూపొందిస్తామని, అవసరమైన సాయం కోసం త్వరలో కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో భేటీ కానున్నట్టు తెలిపారు.

## మహారాష్ట్ర,హర్యానా ఎన్నికల వసూళ్లకే 'హైడ్రా'మా బండి సంజయ్

హైదరాబాద్: కవిత బెయిల్ కోసం వాదించడం వల్లే కేసీఆర్ సూచన మేరకు అభిషేక్‌సింఘ్వీని కాంగ్రెస్ రాజ్యసభకు పంపుతోందని కేంద్రహోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆరోపించారు. బుధవారం(ఆగస్టు21) బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. 'రాజ్యసభ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎందుకు పోటీ చేయడం లేదో చెప్పాలి. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు పది మంది కెసిఆర్ ను కలిసిన మాట వాస్తవం. కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి నిర్ణయించిన వ్యక్తి ఉమ్మడి రాజ్యసభ అభ్యర్థిగా ఉన్నారు. కాంగ్రెస్ పార్టీలో బీఆర్ఎస్ విలీనం కావడం తథ్యం. బీజేపీని బద్నాం చేయడానికి కాంగ్రెస్, బీఆర్ఎస్ కుట్రలు చేస్తున్నాయి. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు పార్టీలు కుటుంబ పార్టీలే. రెండు పార్టీలు అవినీతి పార్టీలు. బీజేపీపై తప్పుడు ప్రచారం చేసే హక్కు వాటికి లేదు. ఆరు గ్యారంటీలు అమలు చేయలేక దృష్టి మళ్ళించే ప్రయత్నం చేస్తున్నారు. విగ్రహాల చర్చ అనవసరం. సచివాలయం ముందు వాజ్‌పేయి విగ్రహం పెట్టాలని మాకు ఉంది. హైడ్రా పెద్ద అసాముల దగ్గరకు వెళ్ళడం లేదు. మహారాష్ట్ర, హర్యానా ఎన్నికల ఖర్చుకు డబ్బులు కావాలి.. అందుకే ఈ కూల్చివేతలు'అని బండిసంజయ్ అన్నారు.


## మహిళల భద్రతకు ప్రత్యేక నిధి!

### మంత్రులు, ఉన్నతాధికారులతో కోర్‌కమిటీ ఏర్పాటు: మంత్రి సీతక్క

హైదరాబాద్: పని ప్రదేశంలో మహిళలు ధైర్యంగా ఉండేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తోందని మంత్రి సీతక్క వెల్లడించారు. ఇటీవల దేశవ్యాప్తంగా జరుగుతున్న ఘటనలతో మహిళలు భయాందోళనకు గురవుతున్నారని, ఈ పరిస్థితిని అధిగమించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. మహిళలపై దాడులు చేసిన వారికి వెంటనే శిక్ష అమలయితేనే ఇలాంటి ఘటనలు తగ్గుతాయని మంత్రి అభిప్రాయపడ్డారు. మహిళల భద్రతపై బుధవారం సచివాలయంలో మంత్రి సీతక్క సమావేశం నిర్వ హించారు. మహిళలపై హింస పెరగడానికి డ్రగ్స్, గంజాయి కూడా కారణమవుతున్నాయని వివరించారు. ఆసుపత్రులు, మెడికల్ కాలేజీల్లో షీ టీమ్స్ గస్తీ పెంచుతామన్నారు. పబ్లిక్ ప్లేసుల్లో, ఆసుపత్రుల్లో సీసీ కెమెరాలను పెంచుతామన్నారు. మంత్రులు, ఉన్నతాధికారులతో కోర్ కమిటీని ఏర్పాటు చేస్తామని, అన్ని శాఖల్లో త్వరలో ఉమెన్ సేఫ్టీ కమి టీలు నియమిస్తామని తెలిపారు. మహిళల భద్రత కోసం ప్రతి శాఖకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించే అంశాన్ని తమ ప్రభు త్వం పరిశీలిస్తోందన్నారు. మహిళా ఉద్యోగుల భద్రతపై ప్రతీ కార్యాలయంలో కమిటీలు ఏర్పాటు చేయాలని మహి ళా కమిషన్ చైర్‌పర్సన్ నేరెళ్ల శారద సూచించారు.

### బచ్‌పన్ బచావోతో కలసి పనిచేస్తాం..

బాల కార్మికులు, బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ఉద్యమిస్తున్న బచ్‌పన్ బచావో ఆందోళన్ ప్రతినిధుల బృందం బుధవారం సచివాలయంలో మంత్రి సీతక్కతో సమావేశమయింది. నోబెల్ అవార్డు గ్రహీత కైలాశ్ సత్యార్థి నేతృత్వంలో బచ్‌పన్ బచావో ఆందోళన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు సంపూర్ణ బెహరా, ధనుంజయ్ తింగాల్, ప్రతినిధులు వీఎస్ శుక్లా, చందన, వెంకటేశ్వర్లు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బచ్‌పన్ బచావో ఆందోళన్‌తో రాష్ట్ర ప్రభుత్వం కలసి పనిచేస్తుందని తెలిపారు.



## జన్వాడ ఫామ్‌హౌజ్ కేసు.. 'హైడ్రా'కు హైకోర్టు కీలక ఆదేశాలు

హైదరాబాద్: జన్వాడ ఫామ్‌హౌజ్ కూల్చివేత కేసులో హైదరాబాద్ డిజాస్టర్‌మేనేజ్‌మెంట్ అసెట్ ప్రొటెక్షన్ (హైడ్రా)కు తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. జన్వాడ ఫామ్‌హౌజ్ కూల్చివేయకుండా హైడ్రాను ఆదేశించాలంటూ వేసిన పిటిషన్‌ను బుధవారం(ఆగస్టు21) హైకోర్టు విచారించింది. ఫామ్‌హౌజ్ కూల్చివేతలో నిబంధనలకు అనుగుణంగా నడుచుకోవాలని హైడ్రాను కోర్టు ఆదేశించింది. జీవో 99 ప్రకారమే కూల్చివేతలు చేపట్టాలని కోరింది. ఫామ్‌హౌజ్ కూల్చివేయకుండా స్టే ఇవ్వాలన్న పిటిషన్ వాదనను హైకోర్టు తోసిపుచ్చింది. కూల్చివేతకు ముందు ఫామ్‌హౌజ్‌కు సంబంధించిన అనుమతి పత్రాలను పూర్తిగా పరిశీలించాలని హైడ్రా కమిషనర్‌కు హైకోర్టు సూచించింది. హైడ్రా అధికారాలు ఏంటని పిటిషన్ విచారణ సందర్భంగా హైకోర్టు ప్రభుత్వాన్ని అడిగి తెలుసుకుంది. హైడ్రా జీహెచ్ఎంసీతో కలిసి పనిచేస్తుందని హైకోర్టుకు ప్రభుత్వం తెలిపింది. అవుటర్ రింగురోడ్డు(ఓఆర్ఆర్) పరిధిలో చెరువులు, కుంటలను కాపాడటమే హైడ్రా విధి అని అడిషనల్ అడ్వకేట్ జనరల్ హైకోర్టు దృష్టికి తీసుకువచ్చారు. హైడ్రా న్యాయవాది విచారణకు రాకపోవడంపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది.

### ఫామ్ హౌస్ నిర్మాణ అనుమతులపై హైకోర్టు ప్రశ్నలు..

గ్రామపంచాయతీ సర్పంచ్ నిర్మాణానికి అనుమతి ఇచ్చాడని జన్వాడ ఫామ్‌హౌజ్ తరపున పిటిషన్ వేసిన వ్యక్తి తరపు న్యాయవాది కోర్టు తెలిపారు. నిర్మాణానికి అనుమతి ఇవ్వడానికి సర్పంచ్‌కు ఎలాంటి అధికారం ఉందని హైకోర్టు ప్రశ్నించింది. గ్రామపంచాయతీ సెక్రటరీకి మాత్రమే అనుమతులు ఇచ్చే అధికారం ఉందని, సర్పంచ్‌కు లేదని పేర్కొంది.

# 'కాళేశ్వరం' నిర్ణయాలు ఎవరివి?

### రిటైర్డ్ ఈఎన్‌సీ మురళీధర్‌పై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ప్రశ్నల వర్షం



హైదరాబాద్: "కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం విషయంలో అత్యున్నత స్థాయిలో నిర్ణయాలు తీసుకున్నది ఎవరు? ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టుకు బదులు కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించాలనే నిర్ణయం ఎవరిది? కాళేశ్వరం డీపీఆర్‌ను కేంద్ర జలసంఘాని(సీడబ్ల్యూసీ)కి పంపిన తర్వాత మళ్లీ ఎందుకు మార్పులు చేశారు?"అని రాష్ట్ర నీటిపారుదల శాఖ రిటైర్డ్ ఈఎన్‌సీ (జనరల్) సి.మురళీధర్‌పై జస్టిస్ పినాకి చంద్రఘోష్ కమిషన్ ప్రశ్నల వర్షం కురిపించింది. నిర్ణయాలు ప్రభుత్వం స్థాయిలో జరిగాయని మురళీధర్ బదులివ్వగా.. 'ప్రభుత్వం అంటే ఎవరు?'అని కమిషన్ తిరిగి ప్రశ్నించింది. 'హెడ్ ఆఫ్ ది గవర్నమెంట్ (ప్రభుత్వ అధినేత)'అని మురళీధర్ బదులివ్వగా.. ప్రభుత్వఅధినేత అంటే ఎవరని కమిషన్ వివరణ కోరింది. దీంతో నీటిపారుదల శాఖ కార్యదర్శి అని మురళీధర్ బదులిచ్చినట్టు తెలిసింది. కాళేశ్వరం బరాజ్‌లపై విచారణలో భాగంగా జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ బుధవారం బీఆర్‌కేఆర్ భవన్‌లోని తమ కార్యాలయంలో క్రాస్ ఎగ్జామినేషన్ ప్రక్రియను ప్రారంభించి.. తొలిరోజున రిటైర్డ్ ఈఎన్‌సీ మురళీధర్‌ను ప్రశ్నించింది. నీటి లభ్యతపై వ్యాప్కోస్ ఇచ్చిన నివేదిక ఆధారంగా ప్రాణహిత ప్రాజెక్టును రీఇంజనీరింగ్ చేసి.. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించినట్టు మురళీధర్ తెలిపారు. క్షేత్రస్థాయి ఇంజనీర్ల ప్రతిపాదనల ప్రకారమే డీపీఆర్‌లో మార్పులు చేసినట్టు వెల్లడించారు. పలు అంశాల్లో కిందిస్థాయి ఇంజనీర్లు తప్పు చేశారని పేర్కొన్న మురళీధర్.. గత ప్రభుత్వంలోని ప్రజాప్రతినిధుల పాత్రపై ఎలాంటి ప్రస్తావన చేయలేదు. బరాజ్‌ల నిర్మాణం పూర్తికాక ముందే కాంట్రాక్టర్లకు సబ్ స్టాన్షియల్ వర్క్ కంప్లీషన్ సర్టిఫికెట్లు ఎలా జారీ చేశారని కమిషన్ ప్రశ్నించగా.. జారీ చేసిన ఇంజనీర్లది వ్యక్తిగత స్థాయిలో తప్పేనని మురళీధర్ పేర్కొన్నారు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సర్టిఫికెట్ జారీ చేస్తే సూపరి ంటెండింగ్ ఇంజనీర్, చీఫ్ ఇంజనీర్ కూడా సంతకాలు చేశారని కమిషన్ ఎత్తిచూపగా.. వారు తప్పుచేశారని బదులిచ్చారు. బరాజ్‌ల నిర్మాణంలో పర్యవేక్షక ఇంజనీర్లతోపాటు క్వాలిటీ కంట్రోల్ విభాగం ఇంజనీర్లు బాధ్యతల నిర్వహణలో విఫలమయ్యారని కమిషన్ పేర్కొంది. 2016–20 మధ్య బరాజ్‌ల నిర్మాణం జరిగితే.. వరంగల్‌లోని క్వాలిటీ కంట్రోల్ విభాగం ఇంజనీర్లు ఒక్కసారి మాత్రమే తనిఖీ చేయడం ఏమిటని ప్రశ్నించింది. దీనితో సంబంధిత ఇంజనీర్లది తప్పేనని, పక్షం రోజులకోసారి పనుల్లో నాణ్యత పరీక్షించాల్సి ఉంటుందని మురళీధర్ బదులిచ్చారు. బరాజ్‌ల వైఫల్యానికి ఇది ప్రధాన కారణంగా పరిగణించాల్సి ఉంటుందని కమిషన్ తెలపగా.. ఒక కారణం కావచ్చని మురళీధర్ అన్నారు. బరాజ్‌ల కాంక్రీట్ పనులకు నాణ్యత పరీక్షలు నిర్వహించకుండానే రూ.1,342.72 కోట్ల బిల్లులను ఏ విధంగా చెల్లించారు? బిల్లుల రికార్డుల్లో పాత తేదీలతో ఎంట్రీ ఎందుకు చేశారని కమిషన్ ప్రశ్నించగా.. సంబంధిత ఇంజనీర్లది తప్పేనని సమాధానమిచ్చారు. 'డిజైన్ల ప్రకారం బరాజ్‌ల పునాదుల కింద షీట్‌పైల్స్ నిర్మించాల్సి ఉండగా.. సెకెంట్ పైల్స్‌కు ఎందుకు మారారు? నిర్మాణం ప్రారంభించాక డిజైన్లను మార్చవచ్చా? అని కమిషన్ ప్రశ్నించగా.. భూగర్భంలో ఇసుకతోపాటు భారీ రాళ్లు ఉండటంతో మార్చాల్సి వచ్చి0దని మురళీధర్ వివరించారు. నిర్మాణ దశలో డిజైన్లలో మార్పులు జరగడం సాధారణమేనని బదులిచ్చారు. ' బరాజ్‌ల నిర్మాణం పూర్తయ్యాక లోపాలు బయటపడితే ఏం చర్యలు తీసుకున్నారని కమిషన్ ప్రశ్నించగా.. సరిదిద్దేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్టు మురళీధర్ వివరించారు. ' కాంట్రాక్టర్లకు లబ్ధి చేకూర్చడం కోసం భవి ష్యత్తులో అంచనా వ్యయం పెంచుకోవడానికి వీలు కల్పిం చే రీతిలో డిజైన్లను రూ పొందించారా? అని కమిషన్ ప్రశ్నించగా.. లేదని మురళీధర్ బదులిచ్చారు. కాళేశ్వ రం డీపీఆర్‌ను సీడబ్ల్యూసీకి పంపకముందే పనులు ఎందుకు ప్రారంభించారని ప్రశ్నించగా.. ప్యాకేజీ%–%4 పనులు ప్రారంభించినట్టు మురళీధర్ అంగీకరించారు.

# పావుశాతం మాఫీతో వంద శాతం మోసం: కేటీఆర్

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో 'రైతు ధర్నా' కార్యక్రమం చేపట్టనున్నట్టు ప్రకటించారు. బుధవారం బీఆర్ఎస్ కార్యాలయం తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు.

### రైతులపై కేసులు పెట్టి వేధిస్తున్నారు..

"సీఎం రవ్వంత రుణమాఫీ చేసి కొండంత డబ్బా కొట్టుకుంటున్నారు. అసలు రైతులకు ఎంత మేర రుణం మాఫీ అయిందో కూడా సీఎం, మంత్రులకు తెలియనట్టుంది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క రూ.7,500 కోట్లు మాత్రమే రైతుల ఖాతాలో జమయ్యాయని చెప్తున్నారు. నిజంగా వంద శాతం రుణమాఫీ అయి ఉంటే రైతులు ఎందుకు ఆందోళనలు చేస్తున్నారో సీఎం చెప్పాలి.." అని కేటీఆర్ డిమాండ్ చేశారు. రైతులు స్వచ్ఛందంగా ఎక్కడికక్కడ ఆందోళన చేస్తూ, బ్యాంకులను ముట్టడిస్తున్నారని.. రైతు రుణమాఫీ కోరుతున్న రైతులపై ఆదిలాబాద్ జిల్లా తలమడుగు, బజార్‌హత్నూర్‌లలో ప్రభుత్వం కేసులు పెట్టి వేధిస్తోందని మండిపడ్డారు. కేసులను ఉపసంహరించుకోని పక్షంలో రైతులు, బీఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి జైల్‌భరోకు పిలుపునిస్తామని చెప్పారు. లక్షలాది మంది రైతులను మోసం చేసిన ప్రభుత్వంపై చీటింగ్ కేసు నమోదు చేయాలన్నారు.

### బజారు భాషకు వ్యతిరేకంగా పాలాభిషేకాలు

"తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలన్నందుకు సీఎం రేవంత్ బజారు భాష మాట్లాడారు. ఆ బజారు భాషకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ శ్రేణులు తెలంగాణ తల్లికి పాలాభిషేకం చేసి రైతు ధర్నాను ప్రారంభించాలి" అని కేటీఆర్ పిలుపునిచ్చారు. సీఎం నియోజకవర్గం కొడంగల్‌లోని కోస్గి మండలంలో ఐదు బ్యాంకుల్లో కలిపి 20,239 రైతు ఖాతాలుంటే.. కేవలం 8,527 మందికి మాత్రమే రుణమాఫీ జరిగిందని చెప్పారు. రుణమాఫీకి ఎన్నో కుంటిసాకులు చెబుతూ ఆంక్షలు పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం.. రైతుబంధుకు ఇంకెన్ని ఆంక్షలు పెడుతుందోననే అనుమానాలు వస్తున్నాయని తెలిపారు. ఈ రైతు ద్రోహి ప్రభుత్వాన్ని వదిలిపెట్టకుండాం వెంటాడుతాం, వేటాడుతామని చెప్పారు.

### రేవంత్ ఫామ్‌హౌజ్‌ను కూల్చివేయాలి .. హైడ్రా పేరిట హైడ్రామా ఆపండి..

"జన్వాడలో నాకు ఎలాంటి ఫామ్‌హౌజ్ లేదు.. ఓ మిత్రుడి ఫామ్‌ను లీజుకు తీసుకున్నా. ఒకవేళ ఆ ఫామ్‌హౌస్ నిబంధనలకు విరుద్ధంగా ఉంటే కూల్చేయండి. ప్రభుత్వానికి దమ్ముంటే ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్న సీఎం రేవంత్, మంత్రి పొంగులేటి, మహేందర్‌రెడ్డి, వివేక్ వంటి కాంగ్రెస్ నాయకుల రాజభవనాలు కూడా కూల్చేయాలి. ఇప్పటికైనా హైడ్రా పేరుతో చేస్తున్న హైడ్రామా ఆపాలి.." అని కేటీఆర్ డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి నిజాయితీ ఉంటే అన్ని అక్రమ నిర్మాణాలను ఒకేరోజు కూల్చాలని.. రేవంత్‌రెడ్డి ఆధీనంలోని అక్రమ నిర్మాణాలను కూడా కూల్చి అందరికీ ఆదర్శంగా ఉండాలని కోరారు.

# శాంతి సందేశంతో యుద్ధభూమికి!

### ప్రధాని మోదీ ఉక్రెయిన్ పర్యటనపై ప్రపంచదేశాల చూపు

### పుతిన్‌ను కలిసిన నెలన్నరలోపే జెలెన్‌స్కీతో భేటీపై సర్వత్రా ఆసక్తి

ప్రధాని నరేంద్ర మోదీ 2014లో పగ్గాలు చేపట్టినప్పటి నుంచి ఇప్పటిదాకా 78 విదేశీ పర్యటనలు చేశారు! ఒక దేశ ప్రధాని ఇలా విదేశీ పర్యటనలు చేయడం సాధారణమైన విషయమే కాబట్టి ఎవరూ ఆ పర్యటనల గురించి అంతగా పట్టించుకోలేదు! కానీ.. ఇప్పుడు ప్రపంచం చూపంతా మోదీపైన, ఆయన ఉక్రెయిన్ పర్యటనపైనే ఉందంటే అతిశయోక్తి కాదు! అమెరికా, యూకే, చైనాలాంటి దేశాల్లాగా.. రష్యా–ఉక్రెయిన్ యుద్ధం విషయంలో భారత్ ఎటూ మొగ్గు చూపకుండా వ్యవహరించడమే ఈ ఆసక్తికి కారణం!! ఆ కారణంతోనే అమెరికా, యూకే, యూరప్ దేశాలు.. యుద్ధాన్ని ఆపేలా పుతిన్‌ను ఒప్పించాలని ప్రధాని మోదీని ఇన్నాళ్లుగా కోరుతున్నాయి. రెండు దేశాలనూ శాంతిచర్చలకు తేవాలని అప్పీలు చేస్తున్నాయి. "ఇది యుద్ధాల శకం కాదు" అని గతంలో ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలను.. ఎలాంటి సమస్యనైనా చర్చలు, దౌత్యం ద్వారానే పరిష్కరించుకోవాలన్న ఇండియా వైఖరిని.. అమెరికా విదేశాంగ శాఖ అధికారి ఒకరు ఇటీవలే గుర్తుచేశారు. పుతిన్‌తో తనకున్న ప్రత్యేక భాగస్వామ్యాన్ని ఉపయోగించి యుద్ధ విరమణకు ఒత్తిడి తేవాలని మోదీని ఆమె కోరారు. అయినా భారత్ ఆయా దేశాల విజ్ఞప్తులను పెద్దగా పట్టించుకోలేదు. పైగా.. వ్యూహాత్మకంగా రష్యా నుంచి చౌకగా చమురు దిగుమతి చేసుకుంటోంది. ఆ దేశం నుంచి ఆయుధాలను కొనుగోలు చేస్తూనే ఉంది. అదే సమయంలో మానవతా సాయం కింద.. అత్యవసర ఔషధాలు, జనరేటర్లు వంటివాటిని ఉక్రెయిన్‌కు ఈ రెండేన్నరేళ్లుగా పంపిస్తూ తటస్థంగా వ్యవహరిస్తోంది. అయితే, ఉక్రెయిన్‌కు సాయం సంగతి ఎలా ఉన్నా.. రష్యా నుంచి చమురు, ఆయుధాల కొనుగోలుపై యూరప్ దేశాలు మొదట్నుంచీ కినుకగానే ఉన్నాయి. అంతర్జాతీయ ఆంక్షలను సైతం పట్టించుకోకుండా వాటిని కొనుగోలు చేయడం ద్వారా పుతిన్ యుద్ధకాంక్షకు భారత్ ఆజ్యం పోస్తోందని విమర్శిస్తున్నాయి. ఈ పరిణామాలన్నింటి నేపథ్యంలో.. మోదీ ఉక్రెయిన్ పర్యటన అత్యంత ప్రాధాన్యం సంతరించుకుంది. అంతేకాదు.. యుద్ధం మొదలయ్యాక రెండు దేశాల్లోనూ (రష్యా, ఉక్రెయిన్) పర్యటించిన పెద్ద దేశాధినేత ఇప్పటిదాకా ఎవరూ లేరు. ఆ ఘనత కూడా మోదీకి దక్కనుంది. ఇంతటి కీలకమైన పర్యటనలో మోదీ.. ఇరు దేశాలనూ శాంతి చర్చల టేబుల్ వద్దకు తీసుకురాగలరా? లేక.. ఉక్రెయిన్‌కు సాయంతోనే సరిపెడతారా? లేక రష్యాతో మాట్లాడి యుద్ధాన్ని ఆపడానికి ప్రయత్నిస్తానని జెలెన్‌స్కీకి చెబుతారా? అంటే.. వేచి చూడాల్సి ఉందని రాజకీయ నిపుణులు అంటున్నారు. ఉక్రెయిన్ మాత్రం.. మోదీ పర్యటనపై అత్యంత ఆశావహంగా ఉంది. యుద్ధంతో దెబ్బతిన్న తమ ఆర్థికవ్యవస్థను పునర్నిర్మించుకోవడంలో భారత్ సాయాన్ని ఆశిస్తోంది. ఈ క్రమంలోనే.. నెలరోజుల కిత్రం జెలెన్ స్కీ చీఫ్ ఆఫ్ స్టాఫ్ అంద్రేయ్ యెర్మాక్ మన జాతీయ భద్రత సలహాదారు అజిత్ దోభాల్‌కు ఫోన్ చేసి ఉక్రెయిన్ శాంతి సాధనలో మోదీ కీలకపాత్ర పోషిస్తారన్న ఆశాభావాన్ని వెలిబుచ్చారు.

### కీలక దశ..

ఉక్రెయిన్ నుంచి రష్యా సైన్యాన్ని పుతిన్ ఉపసంహరించుకుంటేనే.. ఆయనతో చర్చలు సాధ్యమని జెలెన్‌స్కీ ఇన్నాళ్లూ పట్టుపట్టి కూర్చున్నారు. కానీ, రెండున్నరేళ్లుగా ఉక్రెయిన్‌కు జర్మనీ, బ్రిటన్, ఫ్రాన్స్ తదితర దేశాలు చేస్తున్న సాయం క్రమంగా తగ్గుతోంది. మరోవైపు అమెరికా 'అధ్యక్ష' ఎన్నికల హడావుడిలో ఉంది. దీంతో ఇటీవలే జెలెన్‌స్కీ ఒకింత తగ్గి.. ఎలాంటి షరతులూ పెట్టకుండా తాను చర్చలకు సిద్ధమనే సంకేతాలు ఇచ్చారు. అదే సమయంలో.. ఇన్నాళ్లుగా తమ భూభాగంలో మాత్రమే జరుగుతున్న యుద్ధాన్ని రష్యా భూభాగంలోకి తీసుకెళ్లారు. అక్కడికి తన సేనలను పంపి కర్స్క్ ప్రాంతంలో 90 శాతం భూభాగాన్ని ఆక్రమించుకున్నారు. శాంతికి సిద్ధమంటూనే, 'దాడులకు భయపడం.. ప్రతిదాడులకు సిద్ధం' అనే విషయాన్ని పుతిన్‌కు అర్థమయ్యేలా చెప్పడం జెలెన్‌స్కీ లక్ష్యం. అంతేకాదు.. శాంతి చర్చలంటూ జరిగితే 'మీరు ఆక్రమించుకున్న మా భూభాగాలను మాకిస్తే.. మీ భూభాగాలను మీకిస్తాం'అని బేరం పెట్టొచ్చని ఆయన భావిస్తున్నారు. ఇలాంటి కీలకమైన సమయంలో మోదీ ఉక్రెయిన్ పర్యటనకు వెళ్లడం గమనార్హం.

### పోలండ్ చేరుకున్న ప్రధాని

కీవ్, ఆగస్టు 21: ఉక్రెయిన్ సంక్షోభానికి శాంతియుత పరిష్కారం కనుగొనే అంశంపై ఆ దేశ అధ్యక్షుడు వ్లాదిమిర్ జెలెన్‌స్కీతో విస్తృత చర్చలు జరపనున్నట్లు ప్రధాని మోదీ చెప్పారు. ఉక్రెయిన్ భారత్‌కు మిత్ర దేశమని బుధవారం ఆయన పోలండ్, ఉక్రెయిన్ పర్యటనకు బయల్దేరేముందు ఓ ప్రకటనలో తెలిపారు. ఉక్రెయిన్‌లో వీలైనంత త్వరగా శాంతి స్థాపన జరగాలని కోరుకుంటున్నామన్నారు. పోలండ్, ఉక్రెయిన్ దేశాలతో భారత్ బంధాలు మరింత బలోపేతమవుతాయని ఆశిస్తున్నట్లు తెలిపారు. రెండో రోజుల పర్యటనలో భాగంగా బుధవారం ప్రధాని పోలండ్ చేరుకున్నారు. భారత్, పోలండ్‌ల మధ్య దౌత్యసంబంధాలకు 70 ఏళ్లు పూర్తైన సందర్భంగా మోదీ పోలండ్ పర్యటనకు వెళ్లిన సంగతి తెలిసిందే. 45 ఏళ్ల తర్వాత భారత ప్రధాని పోలండ్ పర్యటనకు వెళ్లడం ఇదే తొలిసారి. కాగా, వార్సాలో ఆయనకు ప్రవాస భారతీయులు ఘనస్వాగతం పలికారు. ఈ పర్యటనలో భాగంగా మోదీ పోలండ్ అధ్యక్షుడు ఆంద్రెజ్ సెబాస్టియన్ డ్యూడా, ప్రధాని డొనాల్డ్ టస్క్‌తో ద్వైపాక్షిక చర్చలు జరపనున్నారు. తర్వాత ఆయన ఈ నెల 23న 'రైల్ ఫోర్స్ వన్' రైలులో ఉక్రెయిన్ రాజధాని కీవ్‌కు చేరుకుంటారు.

# పెను విషాదం

అనకాపల్లి/విశాఖపట్నం/ అచ్యుతాపురం : అది అచ్యుతాపురం ఫార్మా సెజ్‌లోని ఎసెన్షియా ఫార్మా సంస్థ! బుధవారం మధ్యాహ్నం 2.15 గంటల సమయం! మొదటి షిఫ్టు కార్మికులు విధులు ముగించుకుని... రెండో షిఫ్టు సిబ్బంది లోపలికి వెళ్తున్నారు. అంతలోనే... దట్టమైన పొగ అలుముకుంది. ఏం జరుగుతోందో తెలుసుకునేలోపే... చెవులు దద్దరిల్లేలా భారీ పేలుడు! ఒక్కసారిగా హాహాకారాలు! పేకమేడలా కూలిపోయిన ఫ్యాక్టరీ శ్లాబ్! ఒకరిద్దరితో మొదలైన ప్రాణనష్టం... సమయం పెరిగేకొద్దీ పెరుగుతూనే ఉంది. రాష్ట్ర ఫార్మా పరిశ్రమ చరిత్రలోనే అతి పెద్ద ప్రమాదం చోటుచేసుకుంది. ప్రత్యక్ష సాక్షులు, అధికార వర్గాల కథనం ప్రకారం... ఎసెన్షియా అడ్వాన్స్‌డ్ సైన్స్ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీలో ఇంటర్మీడియట్ కెమికల్స్ ఉత్పత్తి చేస్తారు. 40 ఎకరాల్లో విస్తరించిన ఈ కర్మాగారంలో మొత్తం 381 మంది ఉద్యోగులు రెండు షిఫ్టుల్లో పనిచేస్తారు. బుధవారం మధ్యాహ్నం తొలి షిఫ్టు కార్మికులు విధులు ముగించుకుని వెళ్తుండగా... దట్టమైన పొగలు కమ్ముకున్నాయి. కొన్ని నిమిషాల్లోనే భారీ పేలుడు సంభవించింది. దీని తీవ్రతకు శ్లాబ్, గోడ కుప్పకూలిపోయాయి. ఒకదాని వెంట



మరొకటిగా జరిగిన ఘటనలతో కార్మికులు కకావికలమయ్యారు. పేలుడు ధాటికి కొందరి శరీరాలు తుత్తునియలయ్యాయి. శ్లాబ్ శిథిలాల కింద కొందరు నలిగిపోయారు. చుట్టూ దట్టమైన పొగ అలుముకోవడంతో... ఎటుపోతున్నామో తెలియకుండా పరుగులు తీస్తూ గోడలకు తగిలి, మెట్లపై నుంచి కొందరు కింద పడిపోయారు. ఈ మూడు కారణాలతో భారీగా ప్రాణనష్టం సంభవించింది. 'ఎసెన్షియా'లో ఒక్కో షిఫ్టులో 80 మంది కార్మికులు పని చేస్తారు. సరిగ్గా ఏ–షిఫ్టు సిబ్బంది బయటికి వెళ్తూ... బి–షిఫ్టు కార్మికులు లోపలికి వెళ్లేటప్పుడే ఈ ఘోరం జరిగింది. మరో ఐదు నిమిషాలు ఉంటే తొలి షిఫ్టు కార్మికులు మొత్తం బయటికి వచ్చేవాళ్లు. రెండో షిఫ్టు సిబ్బంది వాహనాలు దిగి కర్మాగారం ప్రధాన గేటు దాటి వెళ్తుండగా ఈ పేలుడు జరిగింది. దీంతో బయట ఉన్న కార్మికులు పరుగులు తీశారు. కొందరు ధైర్యం చేసి కర్మాగారంలోకి ప్రవేశించారు. క్షతగాత్రులను అంబులెన్స్‌లు, కర్మాగారం బస్సుల్లో అచ్యుతాపురంలోని వివిధ ప్రైవేటు ఆస్పత్రులకు తరలించారు. ఘాటైన వాసనలతో కూడిన దట్టమైన పొగ కర్మాగార భవనం మొత్తం ఆక్రమించడంతో సహాయక చర్యలకు అంతరాయం కలిగింది.

# నేలరాలిన నేతన్న బ్రతుకు

# బలవన్మరణానికి పాల్పడ్డ పులిపాటి అంజయ్య



నల్గొండ జిల్లా వార్తా మిర్రర్ ప్రతినిధి..చండూరు మునిసిపల్ కు చెందిన చేనేత కార్మికుడు పులిపాటి అంజయ్య(59) బుధవారం తెల్లవారుజామున తన ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడికి భార్య, ఇద్దరు కూతుర్లు. ఇటీవలే చిన్న కూతురు పెళ్లి జరిపించాడు. సరైన మగ్గం పని దొరకక, వంట పని, ఇతర కూలీ పనులు కూడా చేసేవాడు. అయినా, అప్పులు తీర్చలేక ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్నాడని కుటుంబ సభ్యులు తెలిపారు. చేనేతను ఆదుకోవాలని ఇటీవల కార్మికులు చేసిన ధర్నా కార్యక్రమంలో కూడా అంజయ్య పాల్గొన్నాడు. మృతుని కుటుంబానికి ఇరవై లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని ఈ సందర్భంగా చేనేత కార్మికులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.



## చేనేత కార్మికులను ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైంది.

## మృతి చెందిన పులిపాటి అంజయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

## జాతీయ చేతివృత్తుల ఐక్యవేదిక పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఐటిపాముల విజయకుమార్

హయత్ నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి ఆగస్టు 21 చండూరు మున్సిపాలిటీ పరిధిలో చేనేత కార్మికుడు పులిపాటి అంజయ్య ఆర్థిక ఇబ్బందులతో బుధవారం తెల్లవారుజామున తన ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమని అన్నారు. ఐటి పాముల విజయ్ కుమార్ మగ్గాలు నడవకపోవడం వల్లే చేనేత కార్మికులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతూ ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చేనేత రంగాన్ని బలోపేతం చేయడంలో చేనేత కార్మికులకు చేతినిండా పని ఇవ్వడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని అన్నారు. మృతి చెందిన చేనేత కార్మికుడు పులిపాటి అంజయ్య కుటుంబానికి 20 లక్షల ఎక్స్గ్రేషియా ప్రభుత్వం తక్షణమే అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు జాతీయ చేతివృత్తుల ఐక్యవేదిక పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఐటిపాముల విజయ్ కుమార్



# బస్వాపురం భూ నిర్వాసితులకు భూ పరిహారం నిధులు మంజూరు చేయాలని

## -డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కకు వినతి పత్రం అందజేసిన కుంభం అనిల్ కుమార్ రెడ్డి

భువనగిరి వార్త మిర్రర్ ప్రతినిధి ఆగస్టు 21

తెలంగాణ ప్రజా భవన్ లో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కలిసి బస్వాపురం, భూ నిర్వాసితులకు భూపరిహారం ఆర్.అండ్.ఆర్ ప్యాకేజీ నిధులు వెంటనే విడుదల చేయాలని వినతిపత్రం అందజేశారు. డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క వినతి పత్రానికి సానుకూలంగా స్పందించి వెంటనే విడుదల చేస్తామని డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి హామీ ఇచ్చారు



# మహాత్మా జ్యోతి బాపులే గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగస్టు 21 రాయికల్ మండలం అల్లిపూర్ మరియు మెట్పల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో మహాత్మా జ్యోతి బాపులే గురుకుల పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్బుధవారం రోజున రాయికల్ మండలం అల్లిపూర్ మెటుపల్లి పల్లి మండలం పెద్దాపూర్ గురుకుల పాఠశాలలను జగిత్యాల మరియు మెటుపల్లి ఆర్.డి.ఓ తో కలిసి జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ గురుకుల పాఠశాలను మొత్తం సందర్శించి విద్యార్థుల స్థితిగతులను, వారికి కల్పిస్తున్న వసతులను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా విద్యా ప్రమాణాలు, మౌళిక సదుపాయాల గురించి విద్యార్థులతో మాట్లాడారు. ఇందులో భాగంగా గురుకుల పాఠశాలకు కాంపౌండ్ వాల్, టాయిలెట్లకు డోర్ లను, మెస్ డోర్స్, చిన్న చిన్న మరమ్మతులను చేయించాలని అధికారులకు సూచించారు. డైనింగ్ హాల్ షెడ్ నిర్మాణానికి ఎస్టిమేషన్ సమర్పిస్తే నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. ప్రిన్సిపాల్ మరియు టీచర్లతో విద్యార్థుల విద్యా, ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని పేర్కొన్నారు. కలెక్టర్ వెంట ఆర్.డి.ఓ మధుసుధన్, మెట్పల్లి ఆర్డీవో శ్రీనివాస్ జిల్లా సంక్షేమ అధికారి నరేష్, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ ఎల్. సాయిబాబా, డిప్యూటీ తహసీల్దార్, ఎంపిడిఓ, గురుకుల పాఠశాల జిల్లా కో-ఆర్డినేటర్, సంబంధించిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మౌమితకు న్యాయం చేయాలి

## టీఎంసీ ప్రభుత్వాన్ని రద్దు చేయాలి

## - మల్యాల రాకేష్ ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 21 పశ్చిమ బెంగాల్ లోని కలకత్తా ఆర్జీకర్ మెడికల్ కళాశాలలో పీజీ ద్వితీయ సంవత్సరం చదివే ట్రైనీ జూనియర్ డాక్టర్ మౌమిత పై జరిగిన అత్యాచారానికి నిరసనగా ఏబీవీపీ జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో స్థానిక పాత బస్టాండ్ చౌరస్తా దగ్గర ప్లే కార్డులతో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మల్యాల రాకేష్ మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్లో మహిళల మౌమిత ట్రైనింగ్ డాక్టర్ మీద హత్యాచారం జరిగి పది రోజులు గడుస్తున్న అక్కడ ఉన్న టీఎంసీ రాష్ట్ర ప్రభుత్వం కనీసం స్పందించకపోవడం బాధాకరమని దోషులను కాపాడుతూ సాక్ష్యాలను కప్పుపుచ్చుతుంది. హత్యాచారాలను, అరాచకాలను పట్టించుకోకుండా ముఖ్యమంత్రి మహిళా అయినప్పటికీ వారం పది రోజుల నుండి నిరసన వ్యక్తం చేస్తున్నా స్పందించకపోవడం సిగ్గుచేటు అని వారు అన్నారు. అదేవిధంగా ఆర్జీకర్ మెడికల్ కళాశాల మరియు ఆసుపత్రి ముందల నిరసన చేస్తున్న డాక్టర్లపై టీఎంసీ పార్టీ గూండాలు వారిపై దాడి చేసి కళాశాలను ధ్వంసం చేసి జూనియర్ డాక్టర్ మౌమీత అత్యాచారానికి సంబంధించిన పత్రాలను కనుమరుగు చేసి మౌమీత ఆత్మహత్యకు పాల్పడిందని ప్రేరేపించడాన్ని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ తీవ్రంగా ఖండిస్తుంది. బెంగాల్ రాష్ట్ర ముఖ్యమంత్రి మమత బెనర్జీ కి ఏమాత్రం రాజ్యాంగం పట్ల చిత్తశుద్ధి ఉన్న వెంటనే వారి పదవికి రాజీనామా చేయాలనీ ఆయన డిమాండ్ చేశారు. హత్యాచారానికి పాల్పడినటువంటి వ్యక్తులు ఏ పార్టీకి చెందిన వారైనా సరే దోషులను బహిరంగంగా ఉరితీయాలి. హత్యాచారానికి పూర్తి బాధ్యత వహిస్తూ కుటుంబానికి న్యాయం చేయాలి, ఈ సంఘటనపై అధికారుల అలసత్వం మహిళల పైన ఉన్న చిత్తశుద్ధి అర్థమవుతుంది. కాబట్టి వెంటనే ఇలాంటి సంఘటనలు మళ్లీ జరగకుండా చర్యలు తీసుకోవాలి. లేనియెడల ఏబీవీపీ దేశవ్యాప్తంగా తీవ్రంగా ఉద్యమిస్తుందని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి కుందారపు రాజు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మడవేణి సునీల్, విష్ణు, విగ్నేష్, పుణీత్, విశాల్, సిద్ధు, హర్ష, మనోజ్, చందు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# 55వేల విలువ కలిగిన సిసి కెమెరాలు బహూకరించిన. ఏటూరు నాగారం సోషల్ సర్వీస్ వెల్ఫేర్ సొసైటీ

ఏటూరు నాగారం, ఆగస్టు 21 వార్త మిర్రర్, ఏటూరు నాగారం కి 55వేల విలువ కలిగిన సిసి కెమెరాలు. ఏటూరు నాగారం సోషల్ సర్వీస్ వెల్ఫేర్ సొసైటీ.. వారు ఎర్రబెల్లి మనోజ్ .వంగరి సుధాకర్ . ఏటూరు నాగారం ఎస్సై తాజుద్దీన్ కి అందజేశారు అసాంఘిక కార్యకలాపాలను నిరోధించాలని. కోరారు. సి సి కెమెరాల ప్రాముఖ్యతను వివరించారు. సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని. దొంగతనాలు నిర్మూలించడంలో సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ప్రతి ఒక్కరు తమ ఇళ్ల వద్ద వ్యాపార సముదాయాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. గ్రామాలలో నేరాలను నియంత్రించడం కోసం సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం ద్వారా నేరాలను అదుపు చేయవచ్చున్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటు కోసం ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. పూర్తిగా సామాజిక పర్యవేక్షణ మరియు నియంత్రణ పద్ధతులలో గణనీయమైన పెరుగుదల మరియు ప్రపంచవ్యాప్తంగా నేర నిరోధక చర్యలు తీసుకోవడం కోసం ఎంత గానో ఉపయోగ పడుతుంది అన్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది. ఏటూరు నాగారం సోషల్ సర్వీస్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



# ప్రభుత్వ పాఠశాలల అభ్యున్నతే నా లక్ష్యం

## ఎమ్మెల్యే బి ఎల్ ఆర్.





మిర్యాలగూడ, ఆగస్టు:-21 (వార్త మిర్రర్) ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలన్న ప్రభుత్వ సంకల్పం లో భాగంగా నేను నా మిర్యాలగూడ లోని ప్రభుత్వ పాఠశాలల అభ్యున్నతికి పాటుపడతానని స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ అన్నారు. బుధవారం స్థానిక బకలవాడి పాఠశాలలో బాలుర టాయిలెట్స్ ని తన ఎమ్మెల్యే నిధులతో నిర్మించి విద్యార్థుల వినియోగంలోకి తీసుకురావడానికి పాఠశాలను సందర్శించి, టాయిలెట్ నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రార్థన సమయంలో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం పేద పిల్లల బడులను బాగు చేయడం ద్వారా వాళ్ల భవిష్యత్తును మెరుగుపరచడానికి కృషి చేస్తుందని అందులో భాగంగా ప్రతి పాఠశాలలో కనీస వసతులైన టాయిలెట్స్, మంచినీరు ఇతర వనరులు వసతులను సమకూరుస్తున్నానని వాటిని వినియోగించుకుని విద్యార్థులు అభ్యున్నతిని సాధించాలని మంచి ఫలితాలతో మిర్యాలగూడ ప్రాంతా ప్రభుత్వ పాఠశాలలో జిల్లాలోని అత్యుత్తమంగా రూపుదిద్దుకోవాలని ఆయన కోరారు. విద్యార్థులు క్రమశిక్షణతో పర్యావరణం పట్ల పచ్చదనం పట్ల బాధ్యతయుతంగా మెలుగుతూ, భవిష్యత్తులో ఇతరులకు సహాయపడే విధంగా చదివి ఎదగాలని కోరారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు అలుగుబెల్లి కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బకాల్వాడి పాఠశాల పట్ల చూపిస్తున్న ప్రత్యేక శ్రద్ధకు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే ఆశించిన ఫలితాలు రాబట్టడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఎంఈఓ బాలాజీ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయడానికి కృషి చేయాలన్నారు. పాఠశాలలో మంచినీటి వసతికి సంబంధించిన సౌకర్యం, గర్ల్స్ టాయిలెట్స్ నిర్మాణం తో పాటు ,ఎన్సీసి పునరుద్ధరణ చేయించ డానికి గౌరవ శాసనసభ్యులు కృషి చేయాలని పాఠశాల సహోపాధ్యాయులు కస్తూరి ప్రభాకర్ ఈ సందర్భంగా కోరారు. మిగిలిపోయిన పనులను కూడా వెంటనే పూర్తి చేయాలని సంబంధిత అధికారులకూ ఎమ్మెల్యే సూచించారు ఎమ్మెల్యే సూచించారు. ఆగస్టు 15న ఎన్ఎస్పి క్యాంప్ గ్రౌండ్లో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో మగలవాడి పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన ప్రత్యేక సంస్కృతిక తీజ్ నృ త్యంలో పాల్గొన్న విద్యార్థులు అంజలి ,పవిత్ర ,వైశాలి, బిందు ,పల్లవి, పెన్సిస్ ఎన్ సిసి పరేడ్లో లో పాల్గొన్న సాత్విక భవాని చరిష్మాలను అభినందిస్తూ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సీనియర్ టీచర్లు మాధవి, శ్రీనివాసరావు, చిన్నయ్య, నల్ల మేకల వెంకయ్య, రాజు, మంగుతా ,అజ్మత్ ,పీడీలు సైదులు, శ్రీనివాస్ రెడ్డి ,ఉదయ, శ్రీను, రహీం తదితరులు పాల్గొన్నారు

# బంధాల అభయారణ్యంలో 4g సేవలు

## ఎయిర్టెల్ నెట్వర్క్ టవర్ సేవలను ప్రారంభించిన జిల్లా ఎస్పీ డా. శబరిష్. పి ఐపిఎస్



ములుగు, ఆగస్టు 21 వార్త మిర్రర్,దశాబ్దాలు గడుస్తున్న ములుగు అభయారణ్యంలో.. నో.. సిగ్నల్స్ ఇన్నేళ్లుగా అత్యవసర సేవలకు సైతం నోచుకోని ఆదివాసి ప్రజలు ఇన్నాళ్లకు పోలీస్ శాఖ వారి కృషితో..పలు దఫాలుగా.. ఎయిర్టెల్ యాజమాన్యం తో సంప్రదింపులు /చర్చల అనంతరం.. ఎయిర్టెల్ నెట్వర్క్ వారు 4%త్ర% సేవలతో కూడిన సిగ్నల్ టవర్ ను స్థాపించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ములుగు జిల్లా ఎస్పీ డా.శబరిష్ ఐపిఎస్ ని ముఖ్యఅతిథిగా ఆహ్వానించగా ఈరోజు ద్విచక్ర వాహనాల ద్వారా బంధాల చేరుకొని ఎయిర్టెల్ నెట్వర్క్ టవర్ సేవలను ఎస్పీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఈ యొక్క ఎయిర్టెల్ నెట్వర్క్ టవర్ సేవలు బంధాల పోచాపూర్ అల్లిగూడెం గొల్లపల్లి నర్సాపూర్ వంటి మారుమూల గ్రామాల ప్రజలు లబ్ధి పొందుతారని.. ఇంత కాలం నెట్వర్క్ లేక మారు మూల గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అత్యవసర సేవలైన పోలీస్, వైద్యం, అగ్నిమాపక అధికారులను సంప్రదించడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ముఖ్యంగా వైద్య సేవల కోసం సమాచారం అందించలేక ఇబ్బందులకు గురవుతున్నారని ఇకపై అలాంటి సమస్యలు లేకుండా ప్రభుత్వం ద్వారా జిల్లా పోలీస్ శాఖ కృషి చేస్తుందని ఇప్పటికే మేడారం నుండి తాడ్వాయి,తాడ్వాయి నుండి పస్రా మధ్య నెట్వర్క్ ను బలోపేతం చేసే దిశగా నెట్వర్క్ టవర్ల నిర్మాణం కోసం ప్రాతిపదికను పంపించడం జరిగిందని రానున్న కాలంలో నెట్వర్క్ సమస్య ఉన్న మరిన్ని ప్రాంతాలను గుర్తించి పరిష్కరిస్తామని తెలియజేస్తూ నెట్వర్క్ టవర్లు నిర్మించడంలో ప్రతి-నిత్యం శ్రమించిన డీఎస్పీ ములుగు రవీందర్, సి ఐ పస్రా రవీందర్ ఎస్సై తాడ్వాయి శ్రీకాంత్ రెడ్డి లను ఎస్ పి అభినందించారు ఈకార్యక్రమంలో డి.ఎస్.పి ములుగు రవీందర్, ఆపరేషన్ మేనేజర్ సుగుణాకర్ రెడ్డి ప్రాజెక్టు మేనేజర్ సదానందం సిఐ పస్రా గద్దె రవీందర్ ఎస్ ఐ తాడ్వాయి శ్రీకాంత్ రెడ్డి మేనేజర్ రమేష్ బాబు ప్రదీప్ మోతే పాల్గొన్నారు.

# శంకర్పల్లి లో వైభవం ఏసీ బ్యాంకట్ హాల్ ప్రారంభం

## లాంఛనంగా ప్రారంభించిన చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి



శంకర్పల్లి: ఆగస్టు 21: (వార్త మిర్రర్): శంకర్పల్లి మున్సిపల్ పరిధిలోని సంగారెడ్డి రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన వైభవం ఏసి బ్యాంకట్ హాల్ ను బుధవారం చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి లాంఛనంగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఎంపీ, ఎమ్మెల్సీ మాట్లాడుతూ పట్టణ ప్రజలకు అందుబాటులో ఉన్న ఈ బ్యాంకట్ హాలు ను పుర ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. బ్యాంకట్ హాలు యజమానులు పురం గోపికృష్ణ, ముత్తంగి రాజశేఖర్ లను ఎంపీ, ఎమ్మెల్సీ అభినందించారు. హాలు యజమానులు ఎంపీ, ఎమ్మెల్సీలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి భీమ్ భరత్, మాజీ ఎమ్మెల్యే కే.ఎస్ రత్నం, మునిసిపల్ చైర్మన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దండు రాజేశ్వర్, కుటుంబ సభ్యులు పురం లక్ష్మీనారాయణ, మాజీ ఉపసర్పంచ్ దండు సంతోష్ కుమార్, పురం రామకృష్ణ, పురం వంశీకృష్ణ, కౌన్సిలర్లు, మాజీ ఎంపీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, వివిధ పార్టీల నాయకులు, పట్టణ పుర ప్రముఖులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## లాలాపేట్ జయశంకర్ స్టేడియంలో అసాంఘిక కార్యక్రమాలను అరికట్టాలని జెడ్ సి కి వినతి

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఆగస్టు 21.....లాలాపేట్ లోని ప్రొఫెసర్ జయశంకర్ స్టేడియం వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు స్టేడియంలో నెలకొన్న వివిధ సమస్యలపై సికింద్రాబాద్ లోని జోనల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. స్టేడియంలో మందు బాబులు ఆకతాయిల ఆగడాలు ఎక్కువయ్యాయని సంబంధిత సిబ్బంది పట్టించు కోవడం లేద ని జెడ్ సి కి వినతిపత్రంలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ జయశంకర్ స్టేడియం వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు మహేష్,ధనరాజ్,భాస్కర్ గౌడ్, సుబ్బ రాయుడ ు,ఇఎస్ రవి, కిషోర్ యాదవ్,సుజన్ గౌడ్, మున్న తదితరులు పాల్గొన్నారు.




## బెంగాల్ రాష్ట్రం కలకత్తాలో వైద్యురాలిపై అత్యాచారం చేసిన నిందితులని వెంటనే శిక్షించాలి

### శంషాబాద్ ప్రైవేట్ పాఠశాల అసోసియేషన్ అధ్యక్షులు రాజేష్,

శంషాబాద్ వార్త మిర్రర్

బెంగాల్ రాష్ట్రం కలకత్తాలోని వైద్యురాలిపై అత్యాచారం హత్య చేసిన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు వేధింపులపై ప్రభుత్వాలు దృష్టి సారించి నిందితులను కఠినంగా శిక్షించాలని శంషాబాద్ పాఠశాల అసోసియేషన్ అధ్యక్షుడు రాజేష్ అన్నారు బుధవారం శంషాబాద్ పట్టణంలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్బి నగర్హనుమాన్ టెంపుల్ వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... దేశంలోని నానాటికి మహిళల మీద చిన్న పిల్లలు మీద అత్యాచారాలు హత్యలు పెరిగిపోతున్నాయని లేకపోవడం వల్లే ఇలాంటి దారుణాలు జరుగుతున్నాయని ఆయన అన్నారు వైద్యురాలి పై లైంగిక దాడి ఆపై ఆమె చావుకు కారణమైన నిందితులను ఎంతటి వారైనా వదిలిపెట్టకుండా కఠిన శిక్షలుంచాలని అన్నారు. ప్రాణం పోసే వైద్యులనుప్రాణాలు తీయడం ఎంతవరకు సమంజనం అని ఉన్నారు ఇప్పటికైనా నిందితులపై కఠిన శిక్షలు అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవేందర్,శ్రీధర్ రెడ్డి, నిరంజన్, చంద్రశేఖర్,వెంకటరమణ,రాజేశ్వర్ రెడ్డి, కపిల్, సోలామన్, హరిప్రసాద్, థామస్, దీప్తి, తదితరులు పాల్గొన్నారు.



## మెట్టుగూడ లో ఓపెన్ చేయమును ప్రారంభించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

సికింద్రాబాద్, వార్తా మిర్రర్ ఆగస్టు 21... కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి జిహెచ్ఎంసీ పార్క్ ను మెట్టుగూడలో ఒపెన్ జిమ్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మహంకాళి జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి శారదామల్లేష్,మేకల సారంగపాణి, మహంకాళి జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శిరాచమల్ల కృష్ణమూర్తి, కే యం ప్రభు గుప్తా, హరి, వీరన్న, ఎస్. మహేష్, వెంకటేష్ గౌడ్, పోచయ్య యాదవ్, ప్రకాష్ గౌడ్, శ్రీధర్ రావు, రాజేష్ నాయర్, అనిత, అనూష,రాజేశ్వరి, రవీందర్, నీలం శ్రీనివాస్ ముదిరాజ్. జే ప్రకాష్, గంగాధర్, ఆకార రమేష్, సంపత్, రాము వర్మ,రాజేష్ ముదిరాజ్, ప్రశాంత్ రెడ్డి విజయ్, బాబు, ఆదర్శ్, మేకల కీర్తి హర్ష, మంజుల సరోజ, భానుమతి, అనుష, హనుమంతు, గణేష్, శ్రీనివాస్ పుష్పక్, రామకృష్ణ, ఇంద్ర. తదితర నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



## ఏరియా ఉత్పత్తి లక్ష్యం 72 మిలియన్ టన్నులు

### -కార్పొరేట్ జిఎం ఏ రవికుమార్

మందమర్రి ఆగస్ట్ 21: వార్త మిర్రర్ ప్రతినిధి

సింగరేణి యాజమాన్యం 2015-26 ఆర్థిక సంవత్సరానికి ఏరియాకు 72 మిలియన్ టన్నుల ఉత్పత్తిని లక్ష్యంగా నిర్ణయించిందని ఇన్ఫర్మేషన్ అండ్ ప్రాజెక్ట్ మేనేజ్మెంట్ జనరల్ మేనేజర్, పి అండ్ పి ఎస్ఓ టు డైరెక్టర్ ఏ రవికుమార్ తెలిపారు. ఏరియా కార్యాలయంలో బుధవారం ఏరియాలో ప్రొడక్షన్ క్యాపిటల్ ఐటమ్స్ రిక్వైర్మెంట్స్ పై రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను ఏరియా జిఎం జి దేవేందర్, ఇతర అధికారులతో పలు విషయాలపై చర్చించారు. ఇందులో భాగంగా యాజమాన్యం ఏరియాకు నిర్దేశించిన 72 మిలియన్ టన్నుల ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించడానికి అవసరమైన ప్రొడక్షన్ క్యాపిటల్ ఐటమ్స్ కు సంబంధించిన ప్రణాళికలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ఓటు జిఎం రాజేశ్వర్ రెడ్డి, ఏరియా అధికారులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు చెల్లించాలి

### -ఆర్వీఆర్ కాంట్రాక్ట్ ను బ్లాక్ లిస్టులో పెట్టాలి

### -ఎస్సికేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దూలం శ్రీనివాస్

### -ఏరియా జిఎం కార్యాలయం ఎదుట ధర్నా

మందమర్రి ఆగస్ట్ 21: వార్త మిర్రర్ ప్రతినిధి సింగరేణి ఏరియాలోని కేకే ఓసిపి ఓబి లో పనిచేస్తున్న వోల్వో డ్రైవర్లు, బ్లాస్టింగ్ కార్మికులకు వెంటనే వేతనాలు చెల్లించాలని, వేతనాలు చెల్లించకుండా కార్మికులను ఇబ్బందులు గురి చేస్తున్న ఆర్వీఆర్ కాంట్రాక్ట్ ను బ్లాక్ లిస్టులో పెట్టాలని సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం (సిఐటియు) రాష్ట్ర అధ్యక్షుడు దూలం శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం కాంట్రాక్ట్ కార్మికులు విధులు బహిష్కరించి, ఏరియా జిఎం కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం ఏరియా జిఎం జి దేవేందర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా దూలం శ్రీనివాస్ మాట్లాడుతూ, సింగరేణికి ఓబి కార్మికుల శ్రమతోనే వేల కోట్ల రూపాయలు లాభాలు వస్తున్నాయని, అయినప్పటికీ కార్మికులకు సమయానికి వేతనాలు ఇప్పించడంలో మాత్రం సింగరేణి యాజమాన్యం పూర్తిగా నిర్లక్ష్యాన్ని అవలంబిస్తుందని ఆరోపించారు. ప్రతి నెల 7న వేతనాలు ఇవ్వాలని సింగరేణి ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ, దానిని అమలు చేయడంలో సింగరేణి అధికారులు పూర్తిస్థాయిలో విఫలమవుతున్నారని విమర్శించారు. నెలంతా కష్టపడి పనిచేసిన, ఎప్పుడు వేతనాలు వస్తాయో తెలియని దుస్థితిలో సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు



ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకే కుటుంబం, ఒకే లక్ష్యం, ఒకే గమ్యం అని నినాదించే సింగరేణి యాజమాన్యం కాంట్రాక్ట్ విషయంలో మాత్రం సవతి తల్లి ప్రేమను ప్రదర్శిస్తుందని ఆరోపించారు. కాంట్రాక్టు కార్మికులకు వచ్చేవే అరాకోరా వేతనాలని, అవి సైతం సమయానికి ఇవ్వకపోతే కార్మికుల కుటుంబాలు ఎలా బతుకుతాయాని ప్రశ్నించారు. ఆర్వీఆర్ యజమాన్యం ప్రతినెల ఇదేవిధంగా వ్యవహరిస్తుందని, దీనిపై అధికారులు స్పందించి వెంటనే ఆర్వీర్ కాంట్రాక్ట్ ను బ్లాక్ లిస్టులో పెట్టాలని డిమాండ్ చేశారు. కార్మికులకు వేతనాలు ఇచ్చేవరకు ఓపిలో విధులు కార్మికులు విధులు బహిష్కరించడం జరుగుతుందని జిఎం కి తెలిపారు. ఇప్పటికైనా సింగరేణి అధికారులు స్పందించి, సమస్యను పరిష్కరించే చర్యలు తీసుకోకపోతే, యధావిధిగా సమ్మెను కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఓబి వోల్వో డ్రైవర్లు, బ్లాస్టింగ్ కార్మికులు పాల్గొన్నారు.

## మురికి కాల్వల పూడికలను పూర్తి చేసి విష జ్వరాలు ప్రబలుకుండ చర్యలు తీసుకోవాలి

### మురికికాలువలను పరిశీలించిన సీపీఎం బృందం

మిర్యాలగూడ, ఆగస్టు :-21 (వార్త మిర్రర్)మిర్యాలగూడ పట్టణంలోని ప్రధాన మురికి కాల్వల పూడిక తీత పనులు వెంటనే చేపట్టాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ డబ్బికార్ మల్లేష్ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక సీతారాంపురం మురికి కాల్వను సీనియర్ జర్నలిస్ట్ ఆయూబ్ ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ%శీ%లో ప్రధానంగా రెండు మురికి కాల్వలు ఉన్నాయని వాటిలో చెత్త, చెదారం, కంప చెట్లు, వ్యర్థలతో నిండి ఉన్నాయని తెలిపారు. గత ఏడాదిగా పూడిక తీయకపోవడంతో పారిశుధ్యం లోపించి దోమలు, ఈగలు పందులు వ్యాప్తి చెంది విషజ్వరాలు సోకుతున్నాయన్నారు. ప్రతి ఇంటిలో ఒకరు జ్వరం బారిన పడి ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. పూడిక తీత పనులకు 50 రోజుల కిందట కౌన్సిల్ తీర్మానం చేసిన ఇప్పటి వరకు టెండర్లు పిలువకపోవడంతో పనులు నిలిచిపోయన్నారు. ప్రస్తుత వర్ష కాలంలో వర్షాలు పడుతున్నాయని సీజనల్ వ్యాధులు సోకి ప్రజలు మంచనా పడుతున్నారన్నారు. దీనికి తోడు పందులు, విధి కుక్కలు పెరిగిపోయన్నారు. చిన్నారులు, వృద్ధులు బయటకు రావాలంటేనే భయపడుతున్నారని చెప్పారు. వెంటనే కౌన్సిల్ సమావేశం నిర్వహించి పూడిక



తీత పనులు కోసం టెండర్లు వెంటనే పిలిచి పనులు చేపట్టాలన్నారు. వెంకటేశ్వర థియేటర్ వద్ద నీళ్లు రోడ్ల పైకి రాకుండా చర్యలు చేపట్టాలన్నారు. లేనిపక్షంలో ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు భవాండ్ల రవి నాయక్, నాయకులు గుంటోజు వీరాచారి, విష్ణు,సైదులు, రఫీ, బాబా పాల్గొన్నారు.



## మిర్యాలగూడ లో జ్వర సర్వేను ఇంటింటికి వెళ్లి వివరాలను సేకరించాలి

మిర్యాలగూడ ,ఆగస్టు:- 21 (వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణంలో వైద్యారోగ్య శాఖ, మున్సిపల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఫీవర్ సర్వేను సమర్ధవంతంగా నిర్వహించాలని మిర్యాలగూడ ఆర్డీఓ జి. శ్రీనివాస్ రావు, కమిషనర్ ఎండీ.యూసుఫ్ లు కోరారు. బుధవారం ఎన్ఎస్పీ క్యాంపులో ఫీవర్ సర్వే నిర్వహిస్తున్న అంగన్వాడి టీచర్, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు ఆర్డీఓ నివాసానికి వెళ్లి సర్వే నిర్వహించగా పకడ్బందీగా చేయాలని కోరారు. అదే విధంగా కమిషనర్ పట్టణంలోని 29వ వార్డు బంగారుగడ్డలో ఫీవర్ సర్వేను పరిశీలించారు. ఇంటింటికీ తిరిగి జ్వరాల గురించి తప్పని సరిగా తెలుసుకుని వెంట వెంటనే నివేదించాలని కోరారు.





## క్రమశిక్షణతో ఉద్యోగ ధర్మాన్ని పాటించాలి

మందమర్రి ఆగస్ట్ 21: వార్త మిర్రర్ ప్రతినిధి కారుణ్య నియామకాల ద్వారా సింగరేణిలో ఉద్యోగం పొందిన నూతన కార్మికులు క్రమశిక్షణతో తమ ఉద్యోగ ధర్మాన్ని పాటించాలని సింగరేణి ఏరియా జిఎం జి దేవేందర్ సూచించారు. బుధవారం స్థానిక జిఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు 14 మంది మెడికల్ ఇన్ వాలిడేషన్ కార్మికుల వారసులకు ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏరియాలో ఇప్పటివరకు 1878 మంది వారసులకు కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఇతర పరిశ్రమలతో పోలిస్తే సింగరేణిలో పని ప్రదేశాలు, పని సమయాలు భిన్నంగా ఉంటాయన్నారు.విధులకు గైర్హాజరైతే ఉద్యోగ భద్రతకు ముప్పు వాటిల్లే అవకాశము ఉందని సూచించారు. కష్టపడి పని చేసి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ఓటు జిఎం రాజేశ్వర్ రెడ్డి, ఏఐటీయూసీ ఏరియా బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్, నాయకుడు కంది శ్రీనివాస్, సిఎంఓఏఐ ఏరియా కార్యదర్శి పైడీశ్వర్, ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, ఏరియా డివైపిఎం సత్య బోస్, పర్సనల్ విభాగం కార్యాలయ సూపరింటెండెంట్ రాజలింగు, ఏఐటీయూసీ నాయకులు పాల్గొన్నారు.




## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

### -మంచి భవిష్యత్తు వైపు పయనించాలి

### -బెల్లంపల్లి రూరల్ సీఐ సయ్యద్ అఫ్జలూద్దీన్

మందమర్రి ఆగస్ట్ 21: వార్త మిర్రర్ ప్రతినిధి ప్రతి ఒక్కరూ మత్తు పదార్థాలపై అవగాహన కలిగి ఉండాలని, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉంటే, మంచి భవిష్యత్తులకు ప్రయాణించాలని బెల్లంపల్లి రూరల్ సీఐ సయ్యద్ అఫ్జలూద్దీన్ సూచించారు. యాంటీ నార్కోటిక్ అవేర్నెస్ డే లో భాగంగా బుధవారం బెల్లంపల్లిలోని సెయింట్ మేరీస్ ఉన్నత పాఠశాల, కృష్ణవేణి టాలెంట్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు యాంటీ నార్కోటిక్స్ కు సంబంధించి వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. అనంతరం పోటీలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అదేవిధంగా బెల్లంపల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు మత్తు పదార్థాల వినియోగం వాటి వల్ల కలిగే అనర్థాల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ అఫ్జలూద్దీన్ మాట్లాడుతూ, రాష్ట్రానికి గంజాయి రహిత రాష్ట్రంగా మార్చడానికి తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో డైరెక్టర్ ఉత్తర్వుల ప్రకారం రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ ఐపిఎస్, ఐజి ఆదేశాల మేరకు, ప్రతినెల మూడవ బుధవారం యాంటీ నార్కోటిక్ అవేర్నెస్ డే గా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి టూ టౌన్ ఎస్ఐ మహేందర్,తాళ్ల గురజాల ఎస్ఐ సిహెచ్ రమేష్ అయా పాఠశాలల, కళాశాల ఉపాధ్యాయులు, సిబ్బంది , విద్యార్థులు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




## ఇన్ఫార్మర్ నెపంతో ఒక దళిత మహిళను హతమార్చడం హేయమైన చర్య : ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్

భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 21, వార్త మిర్రర్, మావోయిస్టు పార్టీని వీడి బయటకు రావాలనుకున్న ఒక దళిత మహిళను అతికిరాతకంగా చంపి,చర్ల మండలం చెన్నాపురం గ్రామ శివార్లలో మృతదేహాన్ని పడేసిన మావోయిస్టులు చర్ల మండలంలోని మావోయిస్టు ప్రభావిత ప్రాంతమైన చెన్నాపురం గ్రామ శివారులో స్థానికుల సమాచారం మేరకు ఒక మహిళ మృతదేహాన్ని పోలీసులు గుర్తించడం జరిగింది.బంటి రాధాఏనీల్సు అను 25 సంవత్సరాల మహిళను మావోయిస్టులు అతికిరాతకంగా చంపి అక్కడ పడివేశారు.మృతురాలి గురించి వివరాలు సేకరించగా హైదరాబాద్ వాస్తవ్యురాలైన రాధ ఇంటర్మీడియట్ చదివి 2018లో మావోయిస్టు పార్టీలో చేరింది.ఈమె నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ స్పెషల్ జోనల్ కమిటీలో ఏరియా కమిటీ మెంబర్ గా పని చేస్తున్నదని తేలింది.మావోయిస్టు పార్టీ నాయకుల వేధింపులు తట్టుకోలేక పార్టీని వేడి జనజీవన స్రవంతిలో కలవాలనుకున్న బంటి రాధాఏనీల్సు ను పోలీసులకు సమాచారం అందిస్తున్నదనే నెపంతో అతి కిరాతకంగా చంపడం హేయమైన చర్య.సమన్యాయం,సామాజిక న్యాయం అంటూ మాటలు చెప్పే మావోయిస్టు పార్టీ నాయకులు లొంగిపోవాలనుకునే ఇతర సభ్యులను ఎందుకు వదిలేస్తున్నారు. దళితురాలైన రాధను ఎందుకు చంపారో సమాజానికి సమాధానం చెప్పాలి.ఇట్టి విషయంలో చర్ల పోలీస్ స్టేషన్లో 81/2024 క్రింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగింది.సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ భద్రాద్రి కొత్తగూడెం



## ఘనంగా టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి గుండు ముత్తయ్య గౌడ్ జన్మదిన వేడుకలు

### -ముత్తయ్య గౌడ్ ను సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన మల్కాజ్గిరి ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షుడు మురళీకృష్ణ యాదవ్

వార్త మిర్రర్, మల్కాజ్ గిరి: టి యు డబ్ల్యూ జే రాష్ట్ర కార్యదర్శి గుండు ముత్తయ్య గౌడ్ జన్మదిన వేడుకలు వడాయి గూడెం గ్రామ ప్రజలు, జర్నలిస్టు నాయకులు, స్నేహితుల మధ్య మర్యాల గ్రామంలోఘనంగా జరిగాయి. మల్కాజ్ గిరి ప్రెస్ క్లబ్ గౌరవఅధ్యక్షుడు బద్దుల మురళీకృష్ణ యాదవ్ ముత్తయ్య గౌడు ని శాలువాతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభా కాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ముత్తయ్య గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలోని జర్నలిస్టుల సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. తనపై అభిమానంతో పుట్టినరోజు వేడుకలకు వచ్చిన గ్రామస్తులకు స్నేహితులకు సామాజిక మాధ్యమాల ద్వారా తనకి శు భాకాంక్షలు తెలియజేసిన స్నేహితులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాకేష్ నిమ్కర్, బొడ్డు ఆంజనేయులు యాదవ్, అనంత్ యాదవ్, కళ్ళెం కృష్ణ, మరియాల మాజీ సర్పంచ్ చీర సత్యనారాయణ, వాడయి గూడెం మాజీ సర్పంచ్ గుండు మనీష్ కుమార్, రాజేందర్,రాంపల్లి కృష్ణ, జక్కుల చంద్రయ్య యాదవ్,సుమన్, రవి, నోముల నరసింహ, కోట చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## నరేష్ మరణం బాధాకరం

## కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి

సంస్థాన్ నారాయణపూర్, ఆగస్టు21( వార్త మిర్రర్):

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ మండల చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుర్రం నరేందర్ బుధవారం ఉదయం హైదరాబాద్ లో అనారోగ్యం కారణంగా మరణించారు. నారాయణపుర్ లో గుర్రం నరేందర్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి నారాయణపుర్ కాంగ్రెస్ పార్టీ తరుపున 11,000, %ఁ% ఉప్పల లింగస్వామి 5,000 రూపాయలు కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## అనారోగ్యంతో ఉన్న బీఆర్ఎస్ నాయకులు

## సత్యనారాయణ యాదవ్ ను పరామర్శించిన ఆలకుంట హరి

సికింద్రాబాద్, వార్థ మిర్రర్ ఆగస్టు 21 ......తార్నాక డివిజన్ బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సత్యనారాయణ యాదవ్ గత కొన్ని రోజుల నుంచి అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందినారు. ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయి ఇంటికి వచ్చిన సత్యనారాయణ ను బీఆర్ఎస్ గ్రేటర్ హైదరాబాద్ యూత్ ప్రెసిడెంట్ ఆలకుంట హరి వారి ఇంటికి వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితి ని అడిగి తెలుసుకున్నారు. సత్యనారాయణ తో మాట్లాడి త్వరగా కోలుకోవాలని ఆ భగవంతుని ప్రార్థించుచున్నానని చెప్పారు,2001 నుంచి వారు,వారి బీఆర్ఎస్ పార్టీలో చురుకైన పాత్ర పోషిస్తున్నారని హరి గుర్తు చేశారు,ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు బలరాం,సాయి యాదవ్, జనార్ధన్, మహేష్, పాల్గొన్నారు.



## ఘనంగా మునగాల రమణారెడ్డి జన్మదిన వేడుకలు

## గ్రామ శాఖ అధ్యక్షుడు సురేష్ యాదవ్ ఆధ్వర్యంలో పండ్ల పంపిణీ

వార్త మిర్రర్, సంస్థాన్ నారాయణపుర్:

నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు మునగాల రమణారెడ్డి పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ మహమ్మదాబాద్ గ్రామ శాఖ అధ్యక్షుడు నల్లబోతు సురేష్ యాదవ్ ఆధ్వర్యంలో బుధవారం సంస్థాన్ నారాయణపుర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సురేష్ యాదవ్ మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తున్న రమణా రెడ్డి పుట్టినరోజు సందర్భంగా పేదలకు పండ్లు పంపిణీ చేయడం ఆనందంగా ఉందన్నారు రాబోయే రోజుల్లో రమణారెడ్డి ప్రజా ప్రతినిధిగా ప్రజలకు మరింత సేవలు అందచేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాతి లక్ష్మణ్, అందే నరేష్ యాదవ్,దూసరి వెంకటేశం,విడెం సాయి కిషోర్,షేక్ కైసర్,జక్కలి విక్రమ్ యాదవ్,మునగాల గోవర్ధన్ రెడ్డి,సింగం కృష్ణ, చౌటుప్పల్ వాస్తవ్యులు కిన్నె రవి,చుక్క నరసింహ,తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

మంగపేట, ఆగస్టు 21, వార్త మిర్రర్ ,ప్రతి పేదవాడికి ఉచిత వైద్యం అందించాలనే ఉద్దేశ్యంతో సీతక్క ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది.మంగళవారం మంగపేట మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద ఏర్పాటు చేసిన మెగా ఉచిత వైద్య శిభిరానికి ముఖ్య అతిథిగా యువనేత,తెలంగాణ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర సెక్రటరీ దనసరి సూర్య హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా సూర్య మాట్లాడుతూ సీతక్క ఫౌండేషన్ లో ప్రతి నిరుపేద కుటుంబానికి వైద్యం అందించాలనే లక్ష్యంతో ఈ ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశామన్నారు. అనంతరం ఫాదర్ కొలంభో ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ మెడికర్ జనరల్ హాస్పిటల్ డైరెక్టర్ చిన్నప్ప రెడ్డి బృందం వారు రోగులకు టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ, లివర్, గుండె,కిడ్నీ,కాళ్ళ నొప్పులు మొదలగు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.మెగా ఉచిత వైద్య శిభిరంలో దాదాపుగా 900 వందల మందికి పైగా తరలి వచ్చి వైద్య పరీక్షలు చేపించుకుని ఉచితంగా మందులు తీసుకున్నారు.వైద్య శిబిరానికి వచ్చిన రోగులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పార్టీ నాయకులు సౌకర్యాలు కల్పించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మైల జయరామ్ రెడ్డి, జిల్లా ప్రచార కమిటీ చైర్మన్ పూజారి సురేందర్ బాబు,జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యానయ్య జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్ష అభ్యర్థి ఇస్సార్ ఖాన్,జిల్లా సోషల్ మీడియా



కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్రబాబు, జిల్లా కార్యదర్శి మసిరెడ్డి వెంకట్ రెడ్డి, బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు పెద్ది నర్సింహారావు, ప్రధాన కార్యదర్శి కటబోయిన నర్సింహా రావు,ఎస్టీ సెల్ మండలఅధ్యక్షుడు చాద మల్లయ్య, బీసీ సెల్ మండల అధ్యక్షుడు ముత్తినేని ఆదినారాయణ, మండల మైనారిటీ సెల్ అధ్యక్షుడు టీవీ హిదయాతుళ్ళ, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చౌలం వెంకటేశ్వర్లు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మురుకుట్ల నరేందర్, మండల ప్రధాన కార్యదర్శి కారుపోతుల నర్సయ్య గౌడ్,మండల కార్యదర్శి ఏంపల్లి సమ్మయ్య, యూత్ కాంగ్రెస్ గౌరవ అధ్యక్షుడు జంగం భాను, ఉపాధ్యక్షుడు కుర్సం రమేష్, ప్రధాన కార్యదర్శులు చెట్టుపల్లి ముకుందాం, బడిశ ఆదినారాయణ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్థానిక డ్యాన్స్ మాస్టర్లకే ఉపాధి కల్పించాలి

## మాస్టర్స్ అసోసియేషన్

మిర్యాలగూడ ,ఆగస్టు 21:-( వార్త మిర్రర్) తెలంగాణ డాన్స్ స్పోర్ట్ అసోసియేషన్ ఆధ్వర్యం లో జిల్లా కమిటీ సమావేశంతెలంగాణ డాన్స్ స్పోర్ట్ అసోసియేషన్ నల్గొండ జిల్లా కమిటీ సమావేశం ను బుదవారం మిర్యాలగూడ పట్టణంలోని కళాభారతి ఆడిటోరియంలో ఆవరణలో ఏర్పాటుచేసిన జిల్లా డాన్స్ మాస్టర్స్ సమావేశంలో తెలంగాణ స్పోర్ట్ జిల్లా అధ్యక్షుడు పాతనబోయిన శేఖర్ మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో పనిచేస్తున్నటువంటి డాన్స్ మాస్టర్ లందరూ ఐక్యంగా ఉండాలని జిల్లాల వారీగా అసోసియేషన్ ఏర్పాటు చేయడం ద్వారా ఏ జిల్లా వారు, ఆ జిల్లాలోనే తమ డాన్స్ వృత్తిని కొనసాగించాలే తప్ప, వేరే జిల్లాల మాస్టర్లు ఇంకొక జిల్లాకు వెళ్లి డాన్స్ నేర్పడం సమంజసం కాదని వారు అన్నారు. త్వరలో జిల్లా కమిటీ సభ్యులు అందరికీ అసోసియేషన్ ద్వారా ఐడి కార్డులను అందజేస్తామని అసోసియన్ కాదని ఎవరైతే డాన్స్ మాస్టర్లు జిల్లాలో కొనసాగితే వారిపై అసోసియేషన్ తరపున చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఒక మాస్టర్ ఒక స్కూల్లో చేస్తున్నప్పుడు వేరే డాన్స్ మాస్టర్ వచ్చి నేను చేస్తాను అనడం తప్పని యాజమాన్యం ద్వారా తమ స్కూల్లో ఎవరు పనిచేస్తున్నారు తెలుసుకొని ఆ స్కూల్ మాస్టర్ నీ సంప్రదించిన తర్వాతనే డాన్స్ మాస్టర్లు వెళ్లాలని కోరారు. అసోసియేషన్ ద్వారా సభ్యత్వం లేని వారికి పని చేసే అర్హత లేదని, డాన్స్ వృత్తినే నమ్ముకొని జీవనం కొనసాగిస్తున్న డాన్స్ మాస్టర్ లకు తమ వంతు సహకారం ఉండాలని, పాఠశాల




యాజమాన్యాన్ని కోరారు. త్వరలో జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పాఠశాలల జిల్లా అధ్యక్షులతో సంప్రదించి, పాఠశాల యజమానులకు తెలంగాణ డాన్స్ స్పోర్ట్ అసోసియేషన్ ద్వారా లెటర్ ప్యాడ్ లను అందించి డాన్స్ మాస్టర్ల లిస్టులను అందజేస్తామని వారిని తమ పాఠశాలలో డాన్స్ మాస్టర్ గా తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నలగొండ జిల్లా డాన్స్ మాస్టర్ అలుగుబెల్లి వెంకట్, రాము, పవన్, వీరు, బాబి మాస్టర్, రాహుల్, సైదులు పాల్గొన్నారు.



## ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన

శంకర్పల్లి: ఆగస్టు 21: (వార్త మిర్రర్): చేవెళ్ల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఎస్.వెంకటేశం బుధవారం సిబ్బందితో కలిసి ఐబీఎస్ కాలేజీ దొంతాన్ పల్లి దగ్గర ఆటో డ్రైవర్లకు, వాహన దారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ద్విచక్ర వాహనదారులు కచ్చితంగా హెల్మెట్ ధరించాలని అన్నారు. మైనర్లకు వాహనం ఇస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు. ట్రిపుల్, మొబైల్ డ్రైవింగ్, ట్రాఫిక్ ఉల్లంఘనల కారణంగా జరిగే దుష్ఫలితాల గురించి వివరించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



మిర్యాలగూడ నవభూమి, ఆగస్టు 21:-

మిర్యాలగూడ పట్టణంలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల క్రమబద్ధీకరణను వివిధ వార్డుల్లో బుధవారం నిర్వహించారు. పట్టణంలోని రవీంద్రనగర్, బంగారుగడ్డ, హౌసింగ్ బోర్డు కాలనీలలో మున్సిపల్ కమిషనర్ ఎండీ.యూసుఫ్, టీపీఎస్ అంజయ్య, ఏఆర్ఐ సత్య నారాయణ, వార్డు ఆఫీసర్ సురేష్ తదితరులు దరఖాస్తుదారుల పత్రాలను పరిశీలించారు. పరిశీలన అనంతరం నివేదికను ప్రభుత్వానికి సమర్పిస్తామని కమిషనర్ యూసఫ్ తెలిపారు.



## విజేతలకు బహుమతులు అందజేత

మంగపేట, ఆగస్టు 21, వార్త మిర్రర్ ,

మండల స్థాయి వాలీబాల్ పోటీలను మంగపేట పోలీసు వారి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించగా ప్రథమ బహుమతిని మండలంలోని చింతకుంట గ్రామానికి చెందిన యువకులు ద్వితీయ బహుమతి రాజుపేట గ్రామనికి చెందిన యువకులు గెలుచుకోగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏటూరు నాగారం సర్కిల్ ఇన్స్పెక్టర్ (సిఐ )అనుముల శ్రీనివాస్ హాజరై విజేతలకు బహుమతులను అందజేశారు. అనంతరం సిఐ అనుముల శ్రీనివాస్ సే.నో.టు.డ్రగ్స్ వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐ అనుముల శ్రీనివాస్ మాట్లాడుతూ యువత డ్రగ్స్ బారిన పడవద్దని, మత్తు పదార్థాలను సేవించడం వల్ల కలిగే అనారోగ్య సమస్యల పై అవగాహన కల్పించారు. డ్రగ్స్ సరఫరా చేసే వ్యక్తుల సమాచారం తెలియజేయాలని వారికి పారితోషికం అందజేస్తామని, సమాచారం తెలిపిన వ్యక్తుల వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.



## కరాటేలో మెడల్స్ సాధించిన విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ , ఆగస్టు 21:-( వార్త మిర్రర్) ఇటీవల యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో జరిగిన జాతీయస్థాయిగా పోటీలలో సుమన్ చోటోకాన్ కరాటే అకాడమీ ఆఫ్ ఇండియా మిర్యాలగూడ విద్యార్థిని విద్యార్థులు మెడల్స్ సాధించగా విద్యార్థిని విద్యార్థులను బుధవారం మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ అభినందించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరాటే ఆత్మ రక్షణకు ఆత్మవిశ్వాసానికి అవసరమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా అకాడమి జాతీయ అధ్యక్షులు బూడిద సైదులు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు బహుమతులు గెలుపొందటం ఎంతో అభినందనీయమని ఆయన అన్నారు. కార్యక్రమంలో మాస్టర్ రామకృష్ణనాయక్ పాల్గొన్నారు.

## గృహజ్యోతి 200 యూనిట్ల ఉచిత కరెంటుకు మరొక అవకాశం

లిమున్సిపల్ చైర్మన్ భార్గవ్, కమిషనర్ యూసుఫ్



మిర్యాలగూడ , ఆగస్టు 21:- (వార్త మిర్రర్) గృహజ్యోతి 200 యూనిట్లు ఉచిత కరెంట్ కోసం గతంలో నిర్వహించిన ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న పట్టణ ప్రజలు ఉచిత కరెంట్ రానివారు, ప్రజాపలనా సైట్లో నాట్ అప్లైడ్ అని నమోదు అయినవారు ఆన్లైన్లో ఎడిట్ చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం కలిగించిందని స్థానిక మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, కమిషనర్ ఎండీ.యూసుఫ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. దీనికోసం మిర్యాలగూడ పట్టణ ప్రజలు సంబంధిత కరెంట్ బిల్లు, రేషన్ కార్డ్, ఆధార్ కార్డ్, సెల్ ఫోన్ నెంబర్ తో మిర్యాలగూడ మున్సిపల్ కార్యాలయంలో సంప్రదించాలని మున్సిపల్ శాఖ అధికారులు పేర్కొన్నారు



## వర్షం నేపథ్యంలో రోడ్డుకు అడ్డంగా పడిన చెట్ల కొమ్మలను తొలగించిన జిహెచ్ఎంసి సిబ్బంది

### ప్రజలకు ఇబ్బంది కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్న డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఆగస్టు 21.... తార్నాక డివిజన్ పరిధిలో వరుసగా కురుస్తున్న అకాల వర్షాల కారణంగా కొన్ని పెద్ద వృక్షాలు నేలకు కుంగిపోయాయి. ఈ సందర్భంగా ప్రజల భద్రత దృష్టి లో పెట్టుకొని నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి ముందుచూపుగా చొరవ తీసుకున్నారు. అధికారులతో కలిసి, విద్యుత్ దీపాలకు, మరియు వైర్లకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించే పనిని విజయవంతంగా నిర్వహించారు. ఈ చర్యల ద్వారా, ప్రమాదాలు జరగకుండా ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవడం జరిగింది.



## మీ సేవ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఈ జిల్లా మేనేజర్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 21

జగిత్యాల జిల్లా రాయికల్, కోరుట్ల మండలంలోని మీసేవ కేంద్రాలను ఈ జిల్లా మేనేజర్ మమత ఆకస్మికంగా తనిఖీ చేసి మీసేవ పనితీరును మీసేవ నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా నూతనంగా ప్రవేశపెట్టిన క్యూఆర్ కోడ్ పేమెంట్ విధానాన్ని పరిశీలించి ప్రజలందరూ క్యాస్ లెస్ డిజిటల్ పేమెంట్ చేయాలని సూచించారు. దీనివలన ఎలాంటి అదనపు రుసుము చెల్లించకుండా ఉపయోగపడుతుందని ప్రజలకు తెలిపారు. జిల్లాలో అన్ని మీసేవ సెంటర్లు ఈఎస్డి గైడ్లైన్స్ ప్రకారము నడుచుకోవాలని దరఖాస్తుదారుల దగ్గర ఎలాంటి అధిక రుసుములు తీసుకోకుండామీసేవ సర్వీసులు చేయాలని హెచ్చరించారు. లేకపోతే వారిపై తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇందులో టిజిటిఎస్ మీసేవ జిల్లా మేనేజర్ చేతన్ పాల్గొన్నారు.



## మహిళా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం గుర్తింపు కార్డుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే బాలు నాయక్

దేవరకొండ ఆగస్టు 21 వార్త మిర్రర్ :దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసం (వ్యవసాయ మార్కెట్ యార్డు)వద్ద ఏర్పాటు చేసిన మహిళా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం గుర్తింపు కార్డుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై,మహిళా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం గుర్తింపు కార్డులను పంపిణీ చేసిన దేవరకొండ శాసన సభ్యులు శ్రీ లినేనావత్ బాలు నాయక్.అనంతరం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం వారు ఎమ్మెల్యే ని శాలువాతో సత్కరించారు.తదనంతరం వారి సమస్యలను ఎమ్మెల్యే ని వివరించగా,ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి,వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తానాని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు,మత్స్య కార్మిక సంఘం వారు లక్ష్మమ్మ, పద్మ, మంగమ్మ, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.




## అధికార మదంతో మహిళలపై వేధింపులు

### -దళిత మహిళపై దాడిని ఖండిస్తున్నాం

### -హెచ్ఎంఎస్ నాయకులు జె శ్రీనివాస్, పార్వతి రాజిరెడ్డి

మందమర్రి ఆగస్ట్ 21: వార్త మిర్రర్ ప్రతినిధి సింగరేణిలో గెలిచిన గుర్తింపు కార్మిక సంఘం నాయకులు అధికార మదంతో మహిళలను తీవ్రంగా వేధిస్తున్నారని, ఇది కార్మిక వర్గం క్షమించదని సింగరేణి మైనర్స్, ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ (హెచ్ఎంఎస్) ఏరియా ఉపాధ్యక్షుడు జె శ్రీనివాస్, కేంద్ర కమిటీ ఉపాధ్యక్షుడు పార్వతి రాజిరెడ్డి లు తెలిపారు. బుధవారం పట్టణంలోని యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, గోదావరిఖనిలో దళిత సింగరేణి కార్మికురాలి పై అధికారం మదంతో, అసభ్యంగా తిడుతూ, వికృతంగా వ్యవహరిస్తూ, పైశాచికంగా, రక్తం కారేలా దాడి చేసిన మడ్డి ఎల్లయ్య ను తక్షణమే ఏఐటియుసి గుర్తింపు కార్మిక సంఘం తన యూనియన్ నుండి ఎల్లయ్య ను తొలగించి, అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోని, జైలుకు పంపాలని డిమాండ్ చేశారు. మహిళా కార్మికురాలని చిన్నచూపు చూసి, చదువుకున్న, చైతన్యవంతమైన మహిళలతో కావాలనే బూట్లు కడగమని, గెస్ట్ హౌస్ లలో, ఇండ్లలో పనులు చేయాలనే అధికారులకు కొమ్ము కాస్తూ, గెలిసిన సంఘాల నాయకులు వ్యవహరిస్తున్నారని, ఇది కార్మిక వర్గం క్షమించరానిదని తెలిపారు. మహిళా కార్మికులు అక్క చెల్లెలు లాంటి వారు అని మరిచి, అధికారులతో కుమ్మక్కై, మహిళలను వేధిస్తే, తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర నాయకులు వెల్ది సుదర్శన్, ఎర్ర శ్రీనివాస్ రెడ్డి, ఏరియా నాయకులు ముఖేష్, థామస్, ప్రదీప్ పాల్గొన్నారు.



## సయ్యద్ అజ్మతుల మృతి పాత్రికేయ రంగానికి లోటు దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్

దేవరకొండ ఆగస్టు 21 వార్త మిర్రర్ :

దేవరకొండ పట్టణానికి చెందిన జనసముద్రం విలేఖరు సయ్యద్ అజ్మతుల మృతి పాత్రికేయ రంగానికి లోటు అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.బుధవారం దేవరకొండ పట్టణంలో అజ్మతుల మృత దేహానికి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అజ్మతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.అజ్మతుల ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఆయన వెంట బొడ్డు గోపాల్ గౌడ్, వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ,బాబా,సత్తార్ నజీర్, చంద్రమౌళి, పగిడిమర్రి సతీష్ విష్ణు,తదితరులు ఉన్నారు.

## గుడిపల్లి మండల ఏఐఎస్ ఎస్ డి కన్వీనర్లుగా మేదరి ప్రసాద్ ధరమల్ల రాజు

కొండ మల్లేపల్లి ఆగష్టు 21 వార్త మిర్రర్ :

నల్గొండ జిల్లా దేవరకొండ లోని అంబేద్కర్ గ్రంథాలయంలో బుధవారం నాడు ధోనియాల గ్రామానికి చెందిన మేదరి ప్రసాద్.గణపురం గ్రామానికి చెందిన దారమల రాజుని బాబాసాహెబ్ అంబేద్కర్ చేత స్థాపించబడిన ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ కొండమల్లేపల్లి గుడిపల్లి మండల కన్వీనర్లుగా ప్రాతినిధ్యం వహించుటకు నియామక పత్రాన్ని ఆ సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డా. బుర్రి వెంకన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి బరుపటి వెంకటయ్య, ఇరువురు నియామక పత్రాన్ని అందజేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి దళిత రత్న డా. బుర్రి వెంకన్న మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ చేత స్థాపించబడిన ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ ను అన్ని గ్రామ కమిటీలను పూర్తిస్థాయిలో విస్తరింప చేయాలని ప్రతి పౌరునికి భారత రాజ్యాంగ హక్కులు పరిచయం చేస్తూ ప్రతి పౌరుడికి రాజ్యాంగ పలాలు అందే విధంగా ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ నాయకులు సామాజిక పోరాటానికి సంసిద్ధులు కావాలన్నారు, ప్రతి పౌరునికి బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం యువత ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం కొండమల్లేపల్లి గుడిపల్లి కన్వీనర్లు మేదరి ప్రసాద్ దార మల్ల రాజు మాట్లాడుతూ మా కు ఈ సంస్థలో మండల కన్వీనర్లు.గా బాధ్యతలు ఇచ్చినందుకు అంబేద్కర్ ఆశయ సాధన కోసం యువతను చైతన్య పరుస్తూ ప్రతి గ్రామంలో గ్రామ కమిటీలు



వేసి ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ సంఘ ఆశయ సాధన కోసం, రాజ్యాంగ హక్కులు తెలిసే విధంగా కార్యక్రమాలు నిర్వహిస్తానని వారు.తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మామిడి చెట్టి యాదగిరి మండల నాయకులు ఖండే ల వెంకన్న. ముల్కశిర విజయ్ అదిరాల తదితరులు పాల్గొన్నారు..

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

### -గంజాయి నిర్మూలన, అవగాహన కోసమే ప్రహరీ క్లబ్

### -మందమర్రి సిఐ కె శశిధర్ రెడ్డి





మందమర్రి ఆగస్ట్ 21: వార్త మిర్రర్ ప్రతినిధి యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, గంజాయి, మాదకద్రవ్యాలు సిగరెట్, గుట్కా, ఆల్కహాల్ వంటి చెడు వ్యసనాలకు ఆకర్షితులై, భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని మందమర్రి సీఐ కే శశిధర్ రెడ్డి సూచించారు. యాంటీ నార్కోటిక్ అవేర్నెస్ దినోత్సవ కార్యక్రమంలో భాగంగా మందమరి పోలీస్ స్టేషన్ పరిధిలోని కార్మెల్ ఉన్నత, పాఠశాల, కళాశాలలో బుధవారం గంజాయి, మాదకద్రవ్యాల వాడుకం, వాటి వల్ల కలిగే దుష్ప్రభావాలు తదితర అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మందమర్రి సీఐ కే శశిధర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో డైరెక్టర్ ఉత్తర్వుల ప్రకారం రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ ఐపీఎస్, ఐజి, ఆదేశాల మేరకు మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ ఐపీఎస్, బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్ పర్యవేక్షణలో పట్టణంలోని కార్మెల్ ఉన్నత పాఠశాల, కళాశాలలో యాంటీ నార్కటిక్ అవేర్నెస్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. గంజాయి తదితర మాదకద్రవ్యాల పై అవగాహన ప్రతి ఒక్కరికి అవసరమని, చెడు వ్యసనాలకు యువత ఆకర్షితులు కాకుండా ఉండాలని సూచించారు. ప్రతి విద్యార్థి ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను శ్రద్ధగా వింటూ, తల్లిదండ్రులు ఆశయాలకు అనుగుణంగా శ్రద్ధగా చదువుకొని, మంచి ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడాలన్నారు. గ్రామంలో ఎవరైనా గంజాయి అమ్మిన, పీల్చిన తమ దృష్టికి తేవాలని, వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని సూచించారు. గంజాయి మహమ్మారి నిర్మూలనకు అందరూ తమవంతుగా కృషి చేయాలని కోరారు. గంజాయి నిర్మూలన, అవగాహన కోసమే విద్యార్థులతో కూడిన యాంటీ డ్రగ్స్ కమిటీ(ప్రహరీ క్లబ్)లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పాఠశాల స్థాయి నుండి విద్యార్థిని విద్యార్థులు గంజాయి, మత్తుపదార్థాలు, మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్ప్రభావాలపై, సమాజం పై వాటి ప్రభావం, తదితర అంశాలపై అవగాహన కల్పించడం కొరకే తెలంగాణ నార్కోటిక్ బ్యూరో ఆదేశాల మేరకు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, స్థానిక పోలీస్ అధికారి సభ్యులుగా పోలీస్ స్టేషన్ పరిధిలో 14 విద్యాసంస్థలలో ప్రహరీ క్లబ్బులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రహరీ క్లబ్ లోని సభ్యులు గంజాయి, మాదకద్రవ్యాల వినియోగం, వాటి వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కలిగి ఉండి, మిగిలిన పాఠశాల, కళాశాల విద్యార్థులకు అవగాహన కల్పించడమే ప్రహరీ క్లబ్ ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్, అదనపు ఎస్ఐ ఎన్ శ్రీనివాస్, పాఠశాల కరస్పాండెంట్, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




## నేడు దివ్యాంగుల విద్యార్థుల ఉచిత పరికరాల నిర్ధారణ శిబిరం

మందమర్రి ఆగస్ట్ 21: వార్త మిర్రర్ ప్రతినిధి

తెలంగాణ సమగ్ర శిక్ష భారత కృత్రిమ అవయవాల నిర్మాణ సంస్థ ఆధ్వర్యంలో దివ్యాంగ విద్యార్థులకు సహాయ ఉపకరణాలు అందించడానికి గురువారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దివ్యాంగ విద్యార్థుల నిర్ధారణ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాధికారి ఎస్ యాదయ్య, జిల్లా సహిత విద్యా సమన్వయకర్త కే చౌదరి లు బుధవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 18 ఏళ్ల లోపు వయస్సు గల దివ్యాంగ విద్యార్థులకు వినికిడి యంత్రాలు, వీల్ చైర్లు, మూడు చక్రాల సైకిల్, స్కూటర్, క్రచ్చెస్, కృత్రిమ అవయవాలు, స్మార్ట్ ఫోన్ లు పొందడానికి దివ్యాంగ విద్యార్థులు ఈ శిబిరానికి హాజరు కావలసిందిగా సూచించారు. శిబిరానికి హాజరయ్యే విద్యార్థులు తమ ఆధార్ కార్డు, సదరన్ సర్టిఫికెట్ ,ఆదాయ ధృవీకరణ పత్రం లేదా రేషన్ కార్డ్ జిరాక్స్, రెండు ఫోటోలు వెంట తీసుకురావాలని సూచించారు. జిల్లాలోని దివ్యాంగ విద్యార్థులు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు 9491420107, 9502709809 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని సూచించారు.



## కుక్క కాటు బాధితులపరామర్శించినరమావత్ రమేష్ నాయక్


నేరేడు గోమ్ము ఆగష్టు 21 వార్త మిర్రర్ :

నేరేడు గోమ్ము మండలం పలుగు తండ లో ఉదయం 10 గంటలకు గ్రామంలో ఉన్న చిన్నారుల పైన పెద్దలపైన కుక్కలు విపరీతంగా దాడి చేయడంతో తీవ్రంగా గాయపడి 6 గురిని దేవరకొండ లోని ప్రభుత్వ హాస్పిటల్ లో చేరడం జరిగింది.విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు రామావత్ రమేష్ నాయక్ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి బాధితులను పరామర్శించి ప్రభుత్వ ఆసుపత్రి సూపరిడెంట్ బి. మంగ్త నాయక్ గారితో మాట్లాడి బాధ్యతలకు మంచి ట్రీట్మెంట్ అందించాలని ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండడంతో వారిని హైదరాబాద్ తరలించడం జరిగింది అనంతరం రామావత్ రమేష్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణలో కుక్కల దాడిలో ఎంతోమంది చిన్నారులు పెద్దలు గాయాల పాలవుతున్న మరణిస్తున్న ఈ ప్రభుత్వం కనీసం చీమకుట్టినట్టు కూడా లేదు ప్రభుత్వ వెంటనే స్పందించి గ్రామాలలో సౌర విహారం చేస్తున్నటువంటి కుక్కల నివారణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ బాధితులకు సరైన వైద్య సదుపాయాలు కల్పించాలని అన్నారు.



## ఎల్లమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే బాలు నాయక్

డిండి ఆగష్టు 21 వార్త మిర్రర్ :డిండి మండలంలోని నెమిలిపూర్ గ్రామానికి చెందిన పీపీఆర్ వారి సొంత వ్యవసాయ క్షేత్రంలో ఎల్లమ్మ పండుగ నిర్వహించిన సందర్భంగా నేడు వారి వ్యవసాయ క్షేత్రంలో ఎల్లమ్మ తల్లి ఆలయాన్ని సందర్శించి,అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.అనంతరం ఎమ్మెల్యే ని శాలువాతో సత్కరించారు. ఆ తల్లి దీవ్వెనలు ఎల్లప్పుడూ దేవరకొండ నియోజక వర్గ ప్రాంత ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో దేవరకొండ జడ్పీటీసీ అరుణ సురేష్ గౌడ్,యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ,మాజి సర్పంచ్ శ్రీను నాయక్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.



## రైతు రుణాలు అన్ని మాఫీ చేస్తాం టెక్నికల్ ఇష్యూతోనే కొందరివి ఆగాయి.

### ఉనికి కోసమే బీఆర్ఎస్ ధర్నాలు

### అన్నదాతలు అధైర్యపడొద్దు - ఇదీ రైతు రాజ్యం.

వార్త మిర్రర్ ప్రతినిధి ఆగస్ట్ 21 : కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు రాజ్యం – అన్నదాతలకు అండగా సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ ఉంటుందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. రేపు బీఆర్ఎస్ నేతలు ఎందుకు ధర్నా చేస్తున్నారో... మాజీమంత్రి సబితమ్మ సైతం చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పాలనలో రైతులకు రుణ మాఫీ కాలేదు, నిరుద్యోగులు సైతం ఉద్యోగ – ఉపాధి లేక ఇబ్బందులు పడ్డారని గుర్తు చేశారు కేఎల్ఆర్. ఏకకాలంలో రూ. 2 లక్షల రుణాలు మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డికి దక్కుతుందన్న అక్కసు... బీఆర్ఎస్ ఉనికి కోసమే తెలంగాణ సమాజాన్ని మోసం చేస్తున్నారని కిచ్చెన్నగారు మండిపడ్డారు. రైతులకు ఇచ్చిన మాటను సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిలబెట్టుకుంటుందని భరోసా ఇచ్చారు లక్ష్మారెడ్డి. మహేశ్వరం నియోజకవర్గంలో బీఆర్ఎస్ హయాంలో ఎంతమంది రుణాలు మాఫీ చేశారో మాజీమంత్రి సబితా చెప్పాలని కేఎల్ఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.



## సేవా కార్యక్రమాల్లో ఈద్గాహ్ కమిటీ ముందంజ

దేవరకొండ ఆగస్టు 21 వార్త మిర్రర్ :

నిరుపేదలకు, వితంతువులకు, అనాథలకు, వికలాంగులకు సేవ చేయడంలో దేవరకొండ ఈద్గాహ్ కమిటీ ముందంజ లో ఉంటుందని ఈద్గాహ్ కమిటీ అధ్యక్షులు సయ్యద్ అజీమొద్దీన్పేర్కొన్నారు. బుధవారం నగరంలో స్థానిక మక్కా మస్జిద్ లో దేవరకొండ ఈద్గాహ్ కమిటీ ఆధ్వర్యంలో ప్రతి నెల మాదిరిగానే 220 మంది వితంతువులకు,అనాథలకు, వికలాంగులకు,పెన్షన్లు పంపిణీ చేశారు. అదేవిధంగా నగర వ్యాప్తంగా ఉన్న 12 మస్జిద్లకు 2 మదర్సాలకు సబహియా తాలీమ్ జీతాలు చెల్లించారు. అనంతరం ఈద్గాహ్ కమిటీ అధ్యక్షులు సయ్యద్ అజీమొద్దీన్ మాట్లాడుతూ ఈద్గా కమిటీ ఆధ్వర్యంలో గత 8 సంవత్సరాలు గా పలు సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. రంజాన్ బక్రీద్ పండుగలలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. భవిష్యత్ లో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తయ్యబ్ మౌలానా, సయ్యద్ మజీద్ మౌలానా, ప్రధాన కార్యదర్శి ఇలియాస్ పటేల్, మహ్మద్ షబ్బీర్ అహ్మద్, సయ్యద్ దస్తగిర్, ఉపాధ్యక్షులు సాలర్ ఖదీర్, మహ్మద్ షబ్బీర్, ఎస్కె బురాన్, జామిన్ అలీ, మహ్మద్ ముజీబ్, ఇలియాస్ బాబా, ఖాజా మైనోద్దీన్, మహ్మద్ అఫ్రోజ్, మహ్మద్ సలీం, మహ్మద్ జాఫర్, మునీర్, సయ్యద్ మొయిన్, ఇక్రమ్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ అజ్మతుల్లా మరణం పత్రికా రంగానికి తీరని లోటు

## -జర్నలిస్టు పార్థివ దేహానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే బాలు నాయక్ జర్నలిస్టులు



దేవరకొండ ఆగస్టు 21 వార్త మిర్రర్ దేవరకొండ పట్టణానికి చెందిన జనసముద్రం జర్నలిస్టు సయ్యద్ అజ్మతుల్లా మరణం పత్రిక రంగానికి తీరనిలోటని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు గాదె గిరిధర్ రావు, ప్రెసిడెంట్ వైఎస్.కర్ణాకర్ అన్నారు. బుధవారం పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జర్నలిస్ట్ కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ యూనుస్ ఉప్పల శ్రీను ముసిని అంజన్ ముసిని అంజిబాబు, దువ్వ ప్రవీణ్, ఇలియాస్, కర్నాటి సైదులు, తదితరులు ఉన్నారు.

## మురికి వాడగా మారిన బ్రాహ్మణపల్లి ప్రధాన రహదారి బీటీ రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలని డిమాండ్

### ఎమ్మార్పీఎస్ టిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముదిగొండ ఎల్లేష్ మాదిగ



డిండి ఆగస్టు 21 వార్త మిర్రర్ డిండి మండలంలో బ్రాహ్మణపల్లి బీటి రోడ్డు సంవత్సరాలకు మంజూరు అయింది ఇప్పటివరకు రోడ్డు పనులు పూర్తి చేయలేదు కాబటి త్వరగా పూర్తి చేయాలని ఎమ్మార్పీఎస్ టిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ,నల్గొండ జిల్లా అసెంబ్లీ ఇంచార్జ్ ముదిగొండ ఎల్లేష్ మాదిగ డిమాండ్ చేశారు, వాహనదారులకు ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగ కుండా ఉన్న బ్రాహ్మణపల్లి రోడ్డు ఇప్పుడు గ్రామం నడిబొడ్డున మురికి వాడగా మారిందని అన్నారు, కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్లనే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, మండలంలోని గజరాల్ తండా, శాంతిగూడెం ప్రజలు కూడా చాలా ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారు, ప్రభుత్వం కాంట్రాక్టర్ గారిపై చర్యలు తీసుకొని, నిబద్ధతతో పని చేసే కాం ట్రాక్టర్ ను, నియమించాలని డిమాండ్ చేశారు.



## ఎల్ఐసి గోల్డెన్ జూబ్లీ ఫౌండేషన్ వారి సిఎస్ఆర్ నిధుల సహకారంతో

విశాఖపట్నం వార్త మిర్రర్

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంక్ నందు రక్త పరీక్షలకు ఉపయోగపడే 31.36 లక్షలు విలువ చేసే బయో రాడ్ కంపెనీ ఎవోలిస్ ట్విన్ ప్లస్, ఐడి ఇంక్యుబేటర్, ఐడి సెంట్రిఫ్యూజ్ వంటి ల్యాబ్ పరికరాలను నేడు ప్రారంభించబడినట్లు రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ వై శివ నాగేంద్ర రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి విశాఖపట్నం రీజినల్ మేనేజర్ జి.బి.వి రామయ్య, అధికారులు ఎన్.జి రవి కిరణ్, వెంకటరావు, చంద్రశేఖర్ పాల్గొని రెడ్ క్రాస్ సేవా కార్యక్రమాలను అభినందిస్తూ, రెడ్ క్రాస్ సేవలో ఎల్ఐసి భాగమైనందుకు హర్షం వ్యక్తం చేస్తూ, ఈ సహకారాన్ని ఎల్లప్పుడూ కొనసాగిస్తామని తెలిపారు.



## పానీపూరి బండ్ల పై మున్సిపల్ అధికారుల దాడులు

మెట్ పల్లి వార్త మిర్రర్ ఆగస్టు21:ఈరోజు మెట్పల్లి మున్సిపల్ కమిషనర్ టి.మోహన్ ఆదేశాలతో పట్టణంలో ఉన్న పానీపూరి బండ్లపై దాడులు నిర్వహించి నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదని జరిమానా 5000 విధించడం అయినది మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాలు పాటించకుంటే కఠిన చర్యలు తప్పవని తెలిపినారు పానీ పూరి మాస్టర్ హ్యాండ్ చేతులకు గ్లౌజులు తలకు టోపీ మాస్క్ తప్పకుండా ధరించి ఉండాలి ప్లాస్టిక్ కవర్ వాడవద్దు మినరల్ వాటర్ వాడాలని తెలిపినారు నాణ్యత ప్రమాణాలు పాటించకుంటే అపరిశుభ్రంగా ఉన్నచో రోజువారి దాడులు నిర్వహించి జరిమానా విధించబడునని తెలిపినారు ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్ హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు ముజీబ్ నిజాంనాయక్ అశోక్ పాల్గొన్నారు

## ప్రభుత్వ భూములను సేద్యం చేసుకుంటున్న పేదలందరికీ పట్టాదారు పాసుబుక్కులు ఇవ్వాలి.



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఆగస్టు21

చౌటుప్పల్ మండలంలోని వివిధ గ్రామాలలో ప్రభుత్వ భూములను సేద్యం చేసుకుంటున్న పేదలకు వెంటనే నూతన పట్టాదార్ పాస్ బుక్కులు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. బుధవారం రోజున చౌటుప్పల పట్టణంలోని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యాలయంలో మండలం కమిటీ సమావేశంలో మండల ఉపాధ్యక్షులు బోయ యాదయ్య అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ గత 60,70 సంవత్సరాలుగా మండల పరిధిలోని తూప్రాన్ పేట, మల్కాపురం, ధర్మోజిగూడెం, పీపుల్ పాడ్, చిన్నకొండూర్, సింగరాయ చెరువు, మందల్లగూడెం, ఎస్. లింగోటం గ్రామాలలో వివిధ సామాజిక తరగతులకు చెందిన వందలాదిమంది పేదలు ప్రభుత్వ భూములను సాగు చేసుకుంటు తమ కుటుంబాలను పోషించుకుంటున్నారని తెలియజేశారు.ఆ కాలంలో భూమిలేని పేదలందరికి ఆ నాటి ప్రభుత్వం భూములను పంపిణీ చేసి పట్టాలు ఇవ్వడంతో ఆ భూములను పైసా పైసా కూడేసుకుని రెక్కలు ముక్కలు చేసుకొని సాగులోకి తెచ్చి ఆ భూమి మీద ఆధారపడి బతుకుతున్న పరిస్థితి ఉన్నదని అన్నారు. కానీ గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో ధరణి పేరుతో వారందరికీ నూతన పాసుబుక్కులు ఇవ్వకుండా ఆపడంతో వారు ప్రభుత్వం నుండి అందించిన రైతు రైతు బంధు, ప్రమాదం జరిగినప్పుడు బీమా, బ్యాంకుల నుండి రుణాలు పొందలేకపోయారని ఆవేదన వెలిబుచ్చారు. ఇప్పటికైనా ఈ ప్రభుత్వం మన్న పేదలు సాగులో ఉండి సేద్యం చేసుకుంటున్నా ప్రతి భూమికి పట్టాలు ఇవ్వాలని కోరినారు. ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం పట్టాలు ఇచ్చే వరకు సేద్యం చేసుకుంటున్నా పేదలను సమీకరించి సంఘం ఆధ్వర్యంలో పోరాటాలను కొనసాగిస్తామని నర్సింహ ప్రభుత్వాన్ని హెచ్చరించినారు. ఈ సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి గుంటోజి శ్రీనివాస్ చారి, మండల ప్రధాన కార్యదర్శి బొజ్జ బాలయ్య , మండల సహాయ కార్యదర్శి మానే సాలయ్య , ఉపాధ్యక్షులు పోట్ట వెంకటయ్య, కమిటీ సభ్యులు నత్తి నరేష్ ,యాట ముత్యాలు , సంఘం సత్తమ్మ పాల్గొన్నారు.

## చౌటుప్పల్ లో టాక్ టైం కేఫ్ మొదటి బ్రాంచ్ ప్రారంభం

### డాక్టర్ కూరేళ్ళ విఠలాచార్య , మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఆగస్టు 21

చౌటుప్పల్ మండల కేంద్రంలోని హ్యాండ్లూమ్ మార్కెట్ రోడ్ లోని చౌటుప్పల్ కాంప్లెక్స్ దగ్గర టాక్ టైం కేఫ్ నూతన బ్రాంచ్ ని ప్రముఖ కవి, రచయిత, డాక్టర్ కూరేళ్ళ విఠలాచార్య మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు ప్రారంభించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో డాక్టర్ కూరేళ్ళ విఠలాచార్య గారు మాట్లాడుతూ టాక్ టైం కేఫ్ సంస్థ ఫౌండర్ ఆవనగంటి సతీష్ (ఆర్టీఐ రక్షక్ వ్యవస్థాపక అధ్యక్షులు) ఏర్పాటు చేసిన నూతన సంస్థ మొదటి ఫ్రాంచైజ్ ని మహిళలకు ఇవ్వడం శుభసూచకం అన్నారు. చౌటుప్పల్ బ్రాంచ్ ఓనర్స్ ఆవనగంటి గౌరి సతీష్ మరియు కోళ్ల శైలజ సైదులు ఏర్పటు చేసిన బ్రాంచ్ అంచెలంచెలుగా ఎదగాలని అలాగే మహిళలు ఇలాంటి బిజినెస్ లు ఏర్పాటు చేసుకుని ఆర్ధికంగా ఎదగాలని వారు కోరారు. కూరెళ్ళ విఠలాచార్యులు గారు టీ గొప్పతనం గురించి మంచి సందేశం ఇచ్చి టాక్ టైం కేఫ్ ఒక్క బ్రాంచ్ తో ఆగకుండా అంచెలంచేలుగా ఎదగాలని వారు దీవించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బోయ దేవేందర్, ఆకాష్ ప్రజా ఫౌండేషన్ చైర్మన్ దుబ్బాక ఆకాష్ రెడ్డి, కౌన్సిలర్లు కొయ్యడ సైదులు గౌడ్, కమిశెట్టి భాస్కర్, సత్యం, గోశిక కరుణాకర్, శేఖర్, నాగరాజు, రాపోల్ లింగస్వామి, కోట సుధాకర్, బుగ్గ రాములు, సాయికుమార్, కోళ్ళ సైదులు, శేఖర్ రెడ్డి, నరేష్, తుడి మురళీధర్, ఆవనగంటి స్వామి, నాగేష్, మల్లేష్, మహేష్, ఆగు నర్సింహ తదితరులు పాల్గొన్నారు.



## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎక్సైజ్ అండ్ మైనింగ్ శాఖ మంత్రివర్యులు శ్రీ కొల్లు రవీంద్ర,

విశాఖపట్నం వార్త మిర్రర్ అధికారం చేపట్టాక మొట్టమొదటిగా విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ విచ్చేసిన కొల్లు రవీంద్ర గారిని తెలుగుదేశం పార్టీ బీసీ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ మళ్ళ సురేంద్రలి మర్యాదపూర్వకంగా కలుసుకొని సత్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలోలి 84వ డివిజన్ కార్పొరేటర్ మాదంశెట్టి నీలబాబు చిన్నతల్లి, 82వ డివిజన్ ఇంచార్జ్ పోలరపు త్రినాథ్, ఎస్. భాను చందర్ (అఖి) మరియు తదితరులు పాల్గొన్నారు



## ఎంపి, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు శాసనసభ నియోజకవర్గాల్లో క్యాంపు కార్యాలయాలను ఒకే చోట ప్రభుత్వమే కట్టించాలి

### మట్టిమనిషి పాండురంగారావు

మిర్యాలగూడ , ఆగస్టు 21:-( వార్త మిర్రర్) ఎంపీ, ఎమ్మెల్సీ ఎమ్మెల్యేలకు క్యాంపు కార్యాలయాలు ప్రభుత్వం నిర్మించాలని మట్టిమనిషి వేనెపల్లి పాండురంగారావు కోరారు. మిర్యాలగూడ మండలం ఆలగడపలో బుధవారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ గత తెలుగుదేశం కాంగ్రెస్ తెరాస ఇప్పుడు మళ్ళీ కాంగ్రెస్ పార్టీలు అధికారంలోకి రాగానేఎంపీ, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు ఇతర ప్రజా ప్రతినిధులు ఎక్కడ ప్రభుత్వ స్థలం వున్నా కట్టడాలు వున్నా దౌర్జన్యంగా ఆక్రమించుకుని దర్జాగా కబ్జాలు చేసారని ఇప్పుడు కూడా మొదలు పెట్టారన్నారు. పదవులని అడ్డం బెట్టుకుని ఈ దురాగతాలకు పాల్పడుతున్నారన్నారు.మళ్ళీ పదవులు దిగాక ఖాళీ చేయడం లేదన్నారు. గతంలో ఎమ్మెల్యేలు కూడా ఇలా చేసేవాళ్ళు. వాళ్లకు పోరాటాల ఫలిత%శీ%గా కార్యాలయాలు కట్టించాక కొద్దిగా తగ్గందన్నారు. మొన్న శాసనసభ ఎన్నికల్లో కొందరు ఓడిపోయినా ఖాళీ చేయక బలవంతంగా ఖాళీ చేయాల్సి వచ్చిందని ప్రభుత్వం ఇలాంటి పరిస్థితులు రాకుండా ఎంపి, ఎమ్మెల్సీలకు ప్రభుత్వ శాశ్వత కార్యాలయాలు ఏర్పాటు చేసి వాళ్ళు దిగిపోగానే ఖాళీ చేయించాలనికేవలం అవి ప్రభుత్వ కార్యాలయాలుగానే ఉండాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అన్ని శాసనసభ నియోజక వర్గాల్లో కార్యాలయాలు ప్రభుత్వమే కట్టించాలని తక్షణమే పనికి పూనుకోవాలన్నారు. ఎంపీ, ఎమ్మెల్సీలకు ప్రతి శాసనసభ నియోజకవర్గాల్లో కార్యాలయాలు ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో లోడంగి సైదులు, మట్టపల్లి వెంకన్న,కే,శ్రీను పాల్గొన్నారు.



## మెట్టుగూడ లో ఓపెన్ జిమ్ ను ప్రారంభించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

సికింద్రాబాద్, వార్తా మిర్రర్ ఆగస్టు 21... కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి జిహెచ్ఎంసీ పార్క్ ను మెట్టుగూడలో ఒపెన్ జిమ్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మహంకాళి జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి శారదామల్లేష్,మేకల సారంగపాణి, మహంకాళి జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శిరాచమల్ల కృష్ణమూర్తి, కే యం ప్రభు గుప్తా, హరి, వీరన్న, ఎస్. మహేష్, వెంకటేష్ గౌడ్, పోచయ్య యాదవ్, ప్రకాష్ గౌడ్, శ్రీధర్ రావు, రాజేష్ నాయర్, అనిత, అనూష,రాజేశ్వరి, రవీందర్, నీలం శ్రీనివాస్ ముదిరాజ్. జే ప్రకాష్, గంగాధర్, ఆకార రమేష్, సంపత్, రాము వర్మ,రాజేష్ ముదిరాజ్, ప్రశాంత్ రెడ్డి విజయ్, బాబు, కీర్తి హర్ష, మంజుల సరోజ, భానుమతి, అనుష, హనుమంతు, గణేష్, శ్రీనివాస్ పుష్పక్, రామకృష్ణ, ఇంద్ర. తదితర నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.





## - మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఆయన చిత్ర పటం వద్ద నివాళులర్పించిన జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్

ములుగు, ఆగస్టు 21, వార్త మిర్రర్, బుధవారం రోజు మంత్రి వర్యులు సీతక్క గన్ మెన్ రాజు బావ ములుగు మండలం లోని జంగాల పల్లి గ్రామానికి చెందిన సర్జన రమేష్ ఇటీవలే మరణించగా వారి దశ దిన కర్మకు హాజరై ఆయన చిత్ర పటం వద్ద నివాళు లర్పించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్,బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వంగ రవి యాదవ్,మండల అధ్యక్షులు ఎండీ చాంద్ పాషా, భాదం ప్రవీణ్,మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు నల్లెల భరత్ కుమార్,మాజీ ఎంపీటీసీ మవురపు తిరుపతి రెడ్డి యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్ష అభ్యర్థి ఇస్సార్ ఖాన్,మాజీ యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కుల రేవంత్ యాదవ్,సోషల్ మీడియా జిల్లా అధ్యక్షులు కర్రి నాగేంద్ర బాబు (పండు) యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు రేసోజు అభి తదితరులు పాల్గొన్నారు



## తప్పుడు వార్తలు రాసిన జర్నలిస్ట్ పై విచారణ చేసి తగు చర్యలు తీసుకోవాలి.

### ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోక్

ములుగు, ఆగస్టు21,వార్త మిర్రర్, బుధవారం రోజు ములుగు జిల్లా కేంద్రం లోని జిల్లా సూపర్డెంట్ అఫ్ పోలీస్ ఎస్పీ డాక్టర్ శబరీష్ ని కలిసి ఇటీవల గత రెండు రోజులు గా ప్రింట్ పేపర్ లో విలేకరి నాపై రాసిన అసత్య కథనం పై సమగ్ర విచారణ జరిపి నా రాజకీయ ఎదుగుదల పై బురద జల్లే ప్రయత్నం చేస్తున్న వారిపై వారి వెనుక వున్నా వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ కి పిటిషన్ ను ఇచ్చిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోక్ ఈ కార్యక్రమం లో..మండల అధ్యక్షులు చంద్ పాషా, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బానోత్ రవి చందర్,బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వంగ రవి యాదవ్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్ష అభ్యర్థి ఇస్సార్ ఖాన్ జిల్లా సీనియర్ నాయకులు బాధం ప్రవీణ్,తదితరులు పాల్గొన్నారు...



## తమిళంలో బంపరాఫర్.. కార్తీ సరసన మాళవిక మోహనన్

మలయాళం, తమిళ భాషల్లో ప్రతిభావంతురాలైన కథానాయికగా పేరు తెచ్చుకుంది మాళవిక మోహనన్. ప్రస్తుతం ఈ భామ తెలుగులో ప్రభాస్ సరసన 'రాజాసాబ్' చిత్రంలో నటిస్తున్నది. తాజాగా ఆమె తమిళంలో కార్తీ సరసన కథానాయికగా నటించే బంపరాఫర్‌ను దక్కించుకుంది. వివరాల్లోకి వెళితే.. కార్తీ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'సర్దార్-2' ఇటీవలే ప్రారంభమైంది.పీఎస్ మిత్రన్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ చెన్నైలో జరుగుతున్నది. ఈ సినిమాలో మాళవిక మోహనన్ కథానాయికగా ఖరారైంది. ఈ విషయాన్ని శుక్రవారం మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. భారీ బడ్జెట్‌తో ఈ సినిమాను తెరకెక్కిస్తున్నామని, కథాగమనంలో మాళవిక మోహనన్ పాత్రకు చాలా ప్రాధాన్యత ఉంటుందని చిత్ర బృందం పేర్కొంది. ఈ చిత్రానికి సంగీతం: యువన్‌శంకర్ రాజా, నిర్మాత: ఎస్.లక్ష్మణ్ కుమార్.



## కిల్లర్ లుక్ లో పాండే బ్యూటీ పేంపరింగ్!

%-%అర్జున్ రెడ్డి%-% హిట్ తో తారాజువ్వలా దూసుకొచ్చిన షాలినీ పాండే జాడిప్పుడు టాలీవుడ్ లో ఎక్కడా కనిపించని సంగతి తెలిసిందే. నాలుగేళ్ల క్రితం నిశబ్దం సినిమాలో కనిపించింది. ఆ తర్వాత మళ్లీ అమ్మడు పత్తా లేదు. బాలీవుడ్ లో అడపాదడపా సినిమాలు చేస్తోంది గానీ అక్కడా సరైన సక్సెస్ రాలేదు. ఇటీవలే రెండేళ్ల గ్యాప్ అనంతరం %-%మహారాజ్%-% సినిమా చేసింది. ఆ తర్వాత మళ్లీ ఇంతవరకూ కొత్త ప్రాజెక్ట్ ప్రకటించింది లేదు. కొత్త అవకాశాల కోసం ఎదురుచూస్తోంది. కానీ స్టార్ కిడ్స్ వేవ్ కారణంగానూ కొన్ని అవకాశాలు కోల్పోతుంది. ఆ మధ్య షాలిని పాండే నటించాల్సిన సినిమా అన్యన్యా పాండే తన్నుకుపోయింది. ట్యాలెంట్ ఉన్నా? ఆ రకంగా కొన్ని అవకాశాలు కోల్పోతుందనే ప్రచారం ఉంది. ఇక అమ్మడి సోషల్ మీడియా యాక్టివిటీ గురించి చెప్పాల్సిన పనిలేదు. సినిమాలతో సంబంధం లేకుండా ఇన్ స్టాలో మాత్రం కుర్రాళ్లను హీటెక్కిస్తుంది. హాట్ ఫోటోలతో సెగలు పుట్టిస్తుంది. డిజైనర్ దుస్తుల్లో నాకెవ్వరూ సాటి అంటూ పోటీ పడుతుంది. తాజాగా సొగసరి మరో న్యూ ఫోటోతో నెట్టింట్లోకి వచ్చేసింది. ఇదిగో ఇక్కడిలా బ్లాక్ కలర్ వింటర్ కోట్ లో దర్శన మిచ్చింది. అమ్మడు స్టైలిష్ గా దిగిన ఓ సెల్ఫీని పోస్ట్ చేసింది. ముఖానికి లైట్ మ్యాకప్.. హెయిర్ స్టైల్.. కిల్లర్ లుక్ ఇంట్రెస్టింగ్. ప్రస్తుతం ఈ ఫోటో అంతర్జాలంలో వైరల్ గా మారింది. షాలినీ పాండే అభిమానులు లుక్ పై ఎవరి స్టైల్లో వారు కామెంట్లు పోస్ట్ చేస్తున్నారు. లుక్స్ గార్జియస్, బ్యూటీఫుల్, క్యూట్ బేబి అంటూ పొగిడేస్తున్నారు. ప్రత్యేకంగా విజయ్ దేవరకొండ %-%అర్జున్ రెడ్డి%-%లో బేబి అని పిలవడాన్ని చాలా కాలానికి అభిమానులు గుర్తు చేసారు. ఇలా అమ్మడు ఇన్ స్టాలో అభిమానులకు రెగ్యులర్ గా టచ్ లో ఉంటుంది.

## ఎర్ర ఫ్రాకులో కుర్ర బ్యూటీ గుండెలు దడదడ

బాలీవుడ్ లో నటవారసురాళ్ల హవా గురించి తెలిసినదే. ఇటీవల 'ది ఆర్చీస్' వెబ్ సిరీస్ తో నలుగురు నటవారసులు రంగ ప్రవేశం చేయగా, కింగ్ ఖాన్ షారూఖ్ వారసురాలు సుహానా ఖాన్ అందులో ఒకరు. సుహానా తదుపరి పాపా షారూఖ్‌తో కలిసి భారీ యాక్షన్ అడ్వెంచర్ లో నటిస్తోంది. మరోవైపు సుహానా తన ఫ్యాషన్ గేమ్‌ని పూర్తిగా మార్చేసింది. ఇటీవల తనలోని హాలి యాంగిల్ ని ప్రదర్శించేందుకు ఈ అప్ కమింగ్ బ్యూటీ ఏమాత్రం సంకోచించడం లేదు. నిరంతరం వేడెక్కించే ఫోటోషూట్లతో అంతర్జాలంలో అగ్గి రాజేస్తోంది.

సుహానా తాజాగా రెడ్ హాట్ డ్రెస్‌లో వీకెండ్ వైబ్స్‌ని ప్రదర్శించిన తీరు ఆకట్టుకుంది. ఈ బ్యూటీ ఇప్పటికి వన్ ఫిలిం వండర్. కానీ జెన్ జెడ్ ఫ్యాషన్ ఐకాన్ గా యూత్ లో వెలిగిపోతోంది. ఇటీవలి ఫోటో షూట్ కోసం ఖాన్ డాటర్ డేవిడ్ కోమా రెడ్ డ్రెస్‌లో డేట్ నైట్ ని ప్లాన్ చేసింది. ఈ దుస్తులలో స్పఘెట్టి పట్టీలు ప్రత్యేకంగా ఆకర్షించాయి. సుహానా రెడ్ ఫ్రాకులో హొయలు పోతూ ఫోటోగ్రాఫర్లకు ఫోజులిచ్చిన వైనం నెట్ లో అగ్గి రాజేస్తోంది. యు-వతరం వాట్సాపుల్లో ఈ ఫోటోలు వైరల్ గా మారుతున్నాయి. సుహానా తండ్రికి తగ్గ తనయగా నటనారంగంలో సత్తా చాటాలని ఉవ్విళ్లూరుతోంది. దానికి తగ్గట్టే యూత్ కి కిక్కిచ్చే ఫోటోషూట్లతో విరుచుకుపడుతోంది. సోషల్ మీడియాల్లో ఈ భామకు భారీగా ఫాలోయింగ్ పెరుగుతోంది.



Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038